

# నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 80 శనివారం 21 - 03 -2026 పేజీలు : 12 వెల-3

## అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం ..

### ముగ్గురు యువకుల మృతి

అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కురుబలకోట మండల పరిధిలోని సర్కారుతోపు సమీపంలో నిన్న రాత్రి ఈ విషాద ఘటన జరిగింది. అతి వేగం, అజాగ్రత్త మూడు కుటుంబాల్లో తీరని శోకాన్ని నింపాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బి.కొత్తకోటకు చెందిన సురేంద్ర, మదనపల్లికి చెందిన మాధవ, మహేశ్ అనే ముగ్గురు యువకులు



## నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

అకాల వర్షంతో పంటనష్టపోయిన వారికి హామీ కలెక్టర్లతో సమీక్షించిన సీఎం చంద్రబాబు 2లో



## ఓ ఇన్ ఫ్లుయెన్సర్ చేసిన రీల్ కు ప్రధాని మోదీ రిప్లయ్...

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఓ సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ చేసిన సరదా విజ్ఞప్తికి స్పందించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, చక్కెర వాడకాన్ని తగ్గించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్ యువరాజ్



2లో

# జాబ్ ఫస్ట్ అనేది కూటమి లక్ష్యం

20లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం

ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీ

మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్లు

ఉగాది ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు వెల్లడి 2లో



2లో

## తమిళనాడులో వాహనాలపైకి దూసుకెళ్లిన బస్సు..

### ఎనిమిది మంది మృతి



2లో

తమిళనాడు రాష్ట్రం, సేలం జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జాతీయ రహదారిలో ఉత్తమసోలాపురం సమీపంలోని అరియనూర్ వద్ద తమిళనాడు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న వాహనాలను ఢీకొట్టడంతో ఎనిమిది మంది మృతి చెందారు.

# రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదు

బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు

మంత్రి నాదెళ్ల మనోహర్ హెచ్చరిక



2లో

# ఇరాన్–ఇజ్రాయిల్ యుద్ధం

## పెట్రోల్, డీజిల్ పై అధికారులను అప్రమత్తం చేసిన సీఎం చంద్రబాబు

ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం ప్రపంచ సరఫరా గొలుసుపై (గ్లోబల్ సప్లయ్ చైన్) తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని, ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎరువుల కొరత ఏర్పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సంక్షోభం ముదరకముందే అప్రమత్తంగా వ్యవహరించాలని, అవసరమైన నిల్వల కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇంధన సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కార మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. ఇండక్షన్ స్టవ్‌లు, పైపుల ద్వారా గ్యాస్ సరఫరా (పీఎన్‌జీ), ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) వంటి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం ద్వారా ఇంధన భద్రతను పటిష్ఠం చేయాలని స్పష్టం చేశారు. ఎల్పీజీ సరఫరా వ్యవస్థను సమీక్షిస్తూ... గ్రామీణ, గిరిజన ప్రాంతాలతో పాటు విద్యా సంస్థలు, ఆలయాలకు సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

## చంద్రబాబుపై రోజా నిప్పులు..



2లో

## ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరం

రైతుల సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు

శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకల్లో రేవంత్ రెడ్డి 2లో



## సేఫ్ జోన్ లో భారత్



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఆధ్యాత్మిక, అభివృద్ధితో పాటు శాంతిబాటలో నడుస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తిరుమల శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది సందర్భంగా స్వామివారి ఆశీస్సుల కోసం వచ్చినట్లు తెలిపారు. ప్రపంచం మొత్తం యుద్ధభూమిలో ఉంటే భారతదేశం మాత్రం ప్రధాని మోదీ నాయకత్వంలో సేవ్ జోన్‌లో ఉందని అన్నారు.

# దేశంలో ప్రీమియం పెట్రోల్‌పై వాత...



2లో

దేశవ్యాప్తంగా ప్రీమియం పెట్రోల్ ధరలు పెరిగాయి. అయితే, సామాన్యులు వినియోగించే సాధారణ పెట్రోల్, డీజిల్ ధరలను మాత్రం స్థిరంగా ఉంచడం ఊరట కలిగించే అంశం. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలైన ఇండియన్ ఆయిల్ (ఐఓసీఎల్), హిందుస్తాన్ పెట్రోలియం (హెచ్ పీసీఎల్) తమ ప్రీమియం రకం పెట్రోల్ ధరలను లీటర్‌కు సుమారు రూ.2 నుంచి రూ.2.30 వరకు పెంచాయి. ఈ కొత్త ధరలు మార్చి 20, శుక్రవారం నుంచే అమలులోకి వచ్చాయి. పెట్రోల్ బంకుల డీలర్ల సమాచారం ప్రకారం, ఐఓసీఎల్ కు చెందిన 'ఎక్స్ పీ 95', హెచ్ పీసీఎల్ కు చెందిన 'పవర్' పెట్రోల్ వంటి హై-ఆక్టేన్ ఇంధనాలపై ఈ పెంపు వర్తిస్తుంది. ఉదాహరణకు, పూణేలో ప్రీమియం పెట్రోల్ ధర లీటర్‌కు రూ.111.68 నుంచి రూ.113.77కి చేరింది. ఈ పెంపు ప్రభావం ప్రధానంగా లగ్జరీ కార్లు, హై-పెర్ఫార్మెన్స్ బైకులు, స్పోర్ట్స్ వాహనాలు వినియోగించే వారిపైనే ఉంటుంది.

## ఏపీలో పదో తరగతి ఇంగ్లీష్ పరీక్ష వాయిదా..

### కొత్త తేదీ ప్రకటించిన ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్‌లో మార్చి 21న జరగాల్సిన పదో తరగతి (ఎస్ఎస్సీ) ఇంగ్లీష్ పరీక్ష వాయిదా పడింది. ఈ పరీక్షను ఏప్రిల్ 2, 2026న నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పరీక్షల డైరెక్టరేట్ అధికారికంగా ఒక ప్రకటనలో తెలిపింది. రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండుగ కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.



2లో

# ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధం:

అమరావతిలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇదే సమావేశంలో, రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టంపై కూడా ఆయన వరుసగా రెండో రోజూ సమీక్ష నిర్వహించారు. భారీ గాలులు, వడగళ్లతో కూడిన వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నష్టం వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రంలోని 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలు దెబ్బతిన్నాయని, దీని విలువ సుమారు రూ.40 కోట్లుగా ఉంటుందని తెలిపారు. అలాగే, 9 జిల్లాల్లోని 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో అరటి, బొప్పాయి, మిరప, మామిడి, నిమ్మ, నారింజ వంటి ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లినట్టు పేర్కొన్నారు. ఈ నష్టం విలువ రూ.22.68 కోట్లుగా అంచనా వేశారు. మొత్తం మీద రాష్ట్రవ్యాప్తంగా రూ.62 కోట్లకు పైగా పంట నష్టం వాటిల్లినట్టు అధికారులు నివేదించారు.

## తమిళనాడులో వాహనాలపైకి దూసుకెళ్లిన బస్సు..

కోయంబత్తూరు నుంచి సేలంకు ప్రయాణిస్తున్న ఈ బస్సులో 40 మంది ఉన్నారు. ఈ బస్సు అదుపు తప్పి అవతలి లైన్‌ను దాటుకుని మరో లైన్‌లోకి వచ్చి ఎదురుగా వెళుతున్న వాహనాలను ఢీకొట్టింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. ఈ బస్సు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న గూడ్స్ ఆటోను, ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఆటోలో ఒకే కుటుంబానికి చెందిన 10 మంది ప్రయాణిస్తున్నారు. వీరంతా ఓ ఫంక్షన్‌కు వెళ్లి వస్తున్నారు. ద్విచక్ర వాహనంపై ఓ మహిళ, ఆమె కూతురు ఉన్నారు. ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు, ద్విచక్ర వాహనంపై వెళుతున్న ఇద్దరు మృతి చెందారు. మృతి చెందినవారిని సెల్వరాజ్, మురుగన్, అముధ, మణికందన్, ఇరుసాయి, సత్య (మణికందన్ భార్య), ఐదేళ్ల నితీష, 11 నెలల జీవికగా గుర్తించారు. మిగిలిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. బస్సులోని కొంతమంది ప్రయాణికులు గాయపడగా, వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అతివేగం కారణంగా డ్రైవర్ బస్సుపై నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.

# చంద్రబాబుపై రోజా నిప్పులు..

ముఖ్యమంత్రి చంద్రబాబు పంచాంగ శ్రవణం సాక్షిగా ప్రజలకు అబద్ధాలు చెప్పారని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా మండిపడ్డారు. ప్రజలు సంతోషంగా ఉన్నారన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలపై ఆమె ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు. 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 1,500 ఇస్తామన్న హామీ ఏమైంది? అది కేవలం ఓట్ల కోసమేనా? అని ఆమె ప్రశ్నించారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, గత జగనన్న పాలనలో రైతులు, పేదలు ఎలా సంతోషంగా ఉన్నారో ప్రజలందరికీ తెలుసని ఆమె గుర్తు చేశారు. నెలకు రూ. 3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి యువతను నట్టేట ముంచారని, రాష్ట్రంలో నిరుద్యోగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తీరుపై కూడా రోజా విమర్శలు గుప్పించారు. టీటీడీ ఛైర్మన్ పదవి నాకు అన్నం పెడుతుందా, నాకు హైదరాబాద్‌లో చాలా వ్యాపారాలు ఉన్నాయి అని బీఆర్ నాయుడు అన్నారని ఆమె మండిపడ్డారు. "అర్హత లేని వారికి పదవులు ఇస్తే ఇలానే మాట్లాడుతారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న బీఆర్ నాయుడు తక్షణమే రాజీనామా చేయాలి. అలాంటి వ్యక్తులను తరిమి తరిమి కొట్టాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## ఏపీలో పదో తరగతి ఇంగ్లీష్ పరీక్ష వాయిదా..

వివరాల్లోకి వెళితే.. రంజాన్ పండుగ సందర్భంగా మార్చి 21వ తేదీని (శనివారం) ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించింది. వాస్తవానికి ముందుగా మార్చి 20న సెలవుగా భావించినప్పటికీ, చంద్రుని దర్శనంపై ఏపీ వక్ఫ్ బోర్డు ఇచ్చిన నివేదిక ఆధారంగా సెలవు తేదీని మార్చి 21కి మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే రోజున పదో తరగతి పరీక్ష షెడ్యూల్ ఉండటంతో విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో విద్యాశాఖ ఈ మార్పు చేసింది. వాయిదా పడిన మూడో లాంగ్వేజ్ ఇంగ్లీష్ పరీక్షను (పేపర్ కోడ్: 13జు & 14జు) ఏప్రిల్ 2వ తేదీన (గురువారం) ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహించనున్నారు. అయితే, మిగతా పరీక్షల షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులు లేవని అధికారులు స్పష్టం చేశారు. ఈ మార్పును విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనించి కొత్త తేదీకి అనుగుణంగా సిద్ధం కావాలని అధికారులు సూచించారు.

## అన్నమయ్య జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం ..

స్నేహితులు. గురువారం రాత్రి పని నిమిత్తం మదనపల్లికి వచ్చి, తిరిగి తమ ఇళ్లకు బైక్‌పై బయలుదేరారు. ఈ క్రమంలో మదనపల్లి పట్టణ శివారులోని అమ్మచెరువుమిట్ట దాటిన తర్వాత జాతీయ రహదారిపై వీరి బైక్ అదుపుతప్పింది. వేగంగా వెళ్లి రోడ్డు డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో ముగ్గురికీ తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వారు సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఒకే ప్రమాదంలో ముగ్గురు స్నేహితులు మరణించడంతో వారి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# కుటుంబ ఆసతుల పంపకం జరగలేదు

## వైఎస్ ఉన్నంతవరకు ఆస్తులన్నీ ఉమ్మడివే

## జగన్ ఇప్పటికైనా చెల్లికి, పిల్లలకు న్యాయం చేయాలి

## వైఎస్ విజయమ్మ సంచలన ప్రకటన



కుటుంబ ఆస్తులపై దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి సతీమణి విజయలక్ష్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 2009లో వైఎస్ఆర్ మరణం వరకున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులేనని స్పష్టం చేశారు. ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదని ఆమె క్లారిటీ ఇచ్చారు. అన్ని ఆస్తులను నలుగురు మనుమళ్లకు సమానంగా పంచాలనేదే వైఎస్ఆర్ ఉద్దేశమని, ఇది ఆయన ఆదేశం కూడా అని స్పష్టం చేశారు. తమ దగ్గరి వాళ్లందరికీ తెలిసిన వాస్తవమిదని విజయలక్ష్మి అన్నారు. ఎంఓయూలో వైఎస్.షర్మిలకు రాసిన ప్రతీ ఆస్తి న్యాయంగా ఆమెకు చెందాల్సినవేనని తెలిపారు. అందుకే వైసీపీ అధినేత, తన కుమారుడు జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ఎంఓయూ రాశారని ప్రస్తావించారు. నిజానికి తనకు తక్కువే రాశారని, సరస్వతి సిమెంట్‌తో సహా ఎంఓయూలో లేని యెలహంక ల్యాండ్ కూడా షర్మిలదేనని చెప్పుకొచ్చారు. జగన్ ఇచ్చానని చెబుతున్న నగదు షర్మిల వాటాకు ఇచ్చిన డెవిడెండ్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఆస్తుల విషయంలో జగన్ తన మేనల్లుడికి, మేనకోడలికి ఇప్పటివరకు అన్యాయం చేశారని చెప్పుకొచ్చారు. ఎప్పటికైనా తనకు న్యాయం చేస్తారని జగన్ తల్లిగా ఆశిస్తున్నానని అన్నారు. ఇప్పటి వరకూ ఆస్తుల పంపకం ఎప్పుడూ జరగలేదని విజయలక్ష్మి క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు చదువుతున్న షర్మిల ఆస్తుల లాంటివి వైఎస్సార్ జగన్‌కు కూడా ఇచ్చారని తెలిపారు. అది ఆస్తి పంపకం కాదని అన్నారు. నిజమేమిటో దేవుడికి, తన కొడుక్కి మాత్రమే తెలుసని చెప్పుకొచ్చారు. తమ ఆస్తులపై గోబెల్స్ ప్రచారం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. మీరు ఎంత కాదన్నా దేవుడే న్యాయం చేస్తారని తెలిపారు. తమ ఆస్తులపై అసత్యాల ప్రచారం మానుకోవాలని వైఎస్ఆర్ భార్యగా చేతులు జోడించి అడుగుతున్నానని అన్నారు. మళ్లీ మళ్లీ మీడియాలో ప్రస్తావించొద్దని వేడుకుంటున్నానని వైఎస్ విజయలక్ష్మి చెప్పారు.

# ఈ నూతన సంవత్సరం రైతు నామ సంవత్సరం

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందిస్తున్నాం అన్నారు. దేశంలోనే రైతుల విషయంలో అతి తక్కువ రుణభారం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ప్రకటించడం మనకు గర్వకారణం అన్నారు. తెలంగాణలో 70 శాతం వ్యవసాయ ఆధారిత కుటుంబాలే,అందుకే రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశాం అన్నారు. రవీంద్రభారతిలో ఉగాది వేడుకలలో భాగంగా శ్రీ పరాభవ నామ ఉగాది పంచాంగాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. 18 వేల కోట్లు రైతు భరోసా కోసం ఖర్చు చేశాం. ఈ నెల 22 న మరోసారి రైతుభరోసా నిధులను విడుదల చేయబోతున్నాం. రైతు సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పట్టుపడుతోంది. ధరణి భూతాన్ని తరిమేసి భూ భారతితో భూసమస్యలను పరిష్కరిస్తున్నాం. దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రభుత్వం ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలు రాకుండా ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నా అన్నారు. రవీంద్రభారతిలో శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకలు జరిగాయి. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, దేవాదాయ ధర్మాదాయ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.. ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు హాజరయ్యారు.

# దేశంలో ప్రీమియం పెట్రోల్‌పై వాత...

సాధారణ వాహనదారులు వాడే రెగ్యులర్ పెట్రోల్, డీజిల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల పైనే స్థిరంగా కొనసాగడం, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా సరఫరాపై ఆందోళనలు పెరగడం ఈ పెంపునకు ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. భారత్ తన చమురు అవసరాల్లో అధిక శాతం దిగుమతులపైనే ఆధారపడుతుంది. దీనికి తోడు రూపాయి విలువ తగ్గడంతో దిగుమతి వ్యయం కంపెనీలకు భారంగా మారింది. ఈ నేపథ్యంలో, పెరిగిన వ్యయ భారాన్ని పూర్తిగా వినియోగదారులపై మోపకుండా, కేవలం ప్రీమియం ఇంధనాల ధరలను మాత్రమే పెంచడం ద్వారా కంపెనీలు నష్టాలను సర్దుబాటు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, ఇంధన సరఫరాపై వస్తున్న వదంతులను నమ్మవద్దని హెచ్‌పీసీఎల్ స్పష్టం చేసింది. "క్రూడ్ ఆయిల్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదు. అదనపు కార్గోలు ఇప్పటికే దేశానికి చేరుకుంటున్నాయి. సరఫరా వ్యవస్థ పటిష్టంగా ఉంది" అని కంపెనీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఇంధన ధరలు భారీగా పెరిగినప్పటికీ, భారత్‌లో సాధారణ ఇంధనాల ధరలు చాలాకాలంగా స్థిరంగా ఉండటం గమనార్హం. తాజా పెంపు ప్రీమియం వినియోగదారులకు కొంత భారం కానుండగా, సామాన్య ప్రజలపై దీని ప్రభావం దాదాపుగా శూన్యం.

## ఉమ్మడి వరంగల్ ను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్.

రాష్ట్ర ప్రభుత్వం తరుపున శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లాను విస్మరించారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందిస్తూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పై పెట్టిన శ్రద్ధ రాష్ట్ర రెండవ రాజధానిగా హైదరాబాద్ కు దీటుగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామని ప్రకటించినప్పటికీ వరంగల్ పై దృష్టి పెట్టలేదని తెలిపారు. వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు, కొత్త ప్రాజెక్టులు,పరిశ్రమల ఊసే లేదని తెలిపారు. అలాగే దేవాదుల ఎత్తిపోతల పథకం సకాలంలో పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించలేని, పేదల పెన్నిది అయిన వరంగల్ ఎంజీఎంకు అవసరమైన నిధులు కేటాయించలేదని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన నిరుద్యోగ భృతి అంశాన్ని ప్రస్తావించకుండా మరోసారి గత ప్రభుత్వాల మాదిరిగానే నిరుద్యోగులను మోసం చేశారని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల అర్హులైన మహిళలకు రూ. 2500 వారి ఖాతాలో జమ చేస్తామన్న హామీ నెరవేర్చలేదని పేర్కొన్నారు. అలాగే రైతులను ఆదుకునేందుకు రైతు భరోసా సకాలంలో అందించడం లేదని తెలిపారు. వరంగల్ నగరంలోని మురికి వాడల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక బడ్జెట్ లో లేదని తెలిపారు.

## రాష్ట్ర బడ్జెట్లో మరోసారి బీసీలను మోసం చేసిన కాంగ్రెస్. ఎంపీ రవిచంద్ర.



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా విస్మరించిందని,బీసీలకు మరోసారి మోసం జరిగిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 3,24,234 కోట్ల భారీ బడ్జెట్ ను ప్రవేశపెట్టి జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు 5%నిధులు కూడా కేటాయించకపోవడం విచారకరమని ఎంపీ రవిచంద్ర తన ప్రకటనలో పేర్కొన్నారు. సమగ్ర సర్వే సందర్భంగా బీసీల జనాభాను 40లక్షలకు పైగా తగ్గించి చూపడమే కాక, కామారెడ్డిలో ఆర్భాటంగా ప్రకటించిన 42% రిజర్వేషన్లను అమలు చేయడంలో,ప్రతి ఏటా బడ్జెట్లో 20వేల కోట్ల చొప్పున కేటాయిస్తామన్న హామీని కాంగ్రెస్ సర్కార్ నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆయన మండిపడ్డారు.

**మంత్రిమండలిలో యాదవ,మున్నూరుకాపు,** రజక, లంబాడీలకు స్థానం కల్పించకుండా, కార్పోరేషన్ ఛైర్మన్ల నియమాకాలలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఎంపీ రవిచంద్ర ఆవేదన వెలిబుచ్చారు. ఎన్నికల సమయంలో యువత ఓట్ల కోసం 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చి నెరవేర్చకపోవడంతో విద్యావంతులైన నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు. వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న వారి ఫీజు బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడం, బడ్జెట్లో ఆ ప్రస్తావనే లేకపోవడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం గురించి భట్టి విక్రమార్క తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనకపోవడం విచారకరమన్నారు. మంత్రివర్గంలోకి వెంటనే ముగ్గురు బీసీలను తీసుకోవాలని,42%రిజర్వేషన్ల అమలునకు పార్లమెంటులో బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన ప్రైవేట్ మెంబర్ బిల్లుకు కాంగ్రెస్ అధిష్టానాన్ని ఒప్పించి కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి పెంచాల్సిందిగా ఎంపీ వద్దిరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

## ఎంపీ వద్దిరాజు ముస్లిం సమాజానికి రంజాన్ శుభాకాంక్షలు.

రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్-రమదాన్) పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దివ్య ఖురాన్ అవతరించిన పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలు చేసి పండుగను జరుపుకుంటున్నారని చెప్పారు. ప్రపంచంలోని ముస్లింలందరూ శ్రద్ధాసక్తులతో జరుపుకునే ఈ పండుగ వారికి అతి ముఖ్యమైనదని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముస్లింల భద్రత, సంక్షేమం,సముద్ధరణకు పలు పథకాలు,కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారన్నారు. కేసీఆర్ అన్ని ధర్మాలను సమదృష్టితో చూసే గొప్ప లౌకికవాది అని,ఆయన పదేళ్ల పాలనలో మత సామరస్యం వెల్లివిరిసి గంగా జమున సంస్కృతికి రాష్ట్రం నిలయంగా మారిందని ఎంపీ రవిచంద్ర చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన మహమూద్ అలీని ఎమ్మెల్సీతో ఉప ముఖ్యమంత్రిని చేసి ప్రధానమైన హోం మంత్రిత్వ శాఖ కేటాయించారని గుర్తు చేశారు.

# జాబ్ ఫస్ట్ అనేది కూటమి లక్ష్యం

ఏటా ఉగాది రోజున జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన హామీ నెరవేరుస్తామని అన్నారు. ఏపీపీఎస్సీ ద్వారా 10,060 ఉద్యోగాలు భర్తీచేసేందుకు ఈసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేసినట్లు ఆయన ప్రకటించారు. మే 15 నుంచి అక్టోబరు వరకు వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలు భర్తీచేస్తామని వివరించారు. ఉగాది పచ్చడి జీవితాలను ప్రతిబింబిస్తుందని, షడ్రుచుల తరహాలో జీవితంలోనూ కష్టసుఖాలు ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2047 నాటికి తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకుని ముందడుగు వేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో గురువారం నిర్వహించిన శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో సీఎం పాల్గొన్నారు. యువతకు ఉద్యోగ కల్పనకు అత్యధిక ప్రాధాన్యమిస్తున్నాం. ఇప్పటివరకు 30,607 మందికి ప్రభుత్వోద్యోగాలు ఇచ్చాం. ప్రైవేటురంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం' అని సీఎం వివరించారు. జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనికి ఉగాది కానుకగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను జత చేశారు. 'శ్రీపరాభవ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వివిధ ప్రభుత్వశాఖల్లో 10,060 ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. మే 15 నుంచి అక్టోబరు 15 వరకు వీటి నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. ఉద్యోగార్థులు సన్నద్ధత, ప్రతిభతో అవకాశాలను అందిపుచ్చుకోవాలని కోరుతున్నాను' అని అందులో పేర్కొన్నారు. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం పంచాగశ్రవణం చేశారు. సంగీత, సాహిత్య, కళారంగాల్లో విశేషకృషి చేసిన 38 మందికి కళారత్న, 112 మందికి ఉగాది పురస్కారాలు సీఎం అందించారు. వ్యవసాయ, ఉద్యాన, తితిదే పంచాంగాలు, సాంస్కృతికశాఖ, శిల్పారామం వార్షిక కార్యక్రమాల క్యాలెండర్లను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. 'మన పండగలు, ఆచారాల్లోనే సైన్స్ ఉంది. వాస్తు, సూర్య నమస్కారాలు ఇలాంటివే. యోగా, నేచురోపతి కూడా ప్రకృతి నుంచి వచ్చినవే. విలువలతో జీవనం గడిపేవారికి ఉన్న ఆనందం మరెవరికీ ఉండదు. మనకంటే విదేశాల్లోని ప్రవాసాంధ్రులు మన సంస్కృతీ సంప్రదాయాలు పాటించి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికీ ఆర్థిక, సామాజిక, ఆరోగ్యభద్రత అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. దివ్యాంగ శక్తి, స్త్రీశక్తి పథకాలతో దివ్యాంగులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. సంపన్నులైన 10శాతం మంది సమాజంలో అట్టడుగున ఉన్న 20శాతం మందిని ఆదుకునేలా పీ4 కార్యక్రమాన్ని చేపట్టాం. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితమిస్తాం. దీనివల్ల కృష్ణా డెల్టాకు, విశాఖకు గ్రావిటీతో నీళ్లు వెళతాయి. తాగు, సాగునీటికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని సరఫరా చేసేలా నీటి యాజమాన్య చర్యలు చేపడుతున్నాం. వేసవికి ముందే రాష్ట్రంలోని జలాశయాల్లో 65శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయి. 2024కు ముందు ఐదేళ్లూ ఎవరూ సంతోషంగా పండగలు చేసుకునే పరిస్థితి లేదు. ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు జరిగాయి. ఇప్పటికీ కుట్రలు చేస్తున్న అలాంటి దుష్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

# రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదు

రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదని ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాపై ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, జాయింట్ కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. ప్రజల్లో అపోహలు, ఆందోళనలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గృహ అవసరాల కోసం ఉద్దేశించిన వంట గ్యాస్ ఎక్కడా కొరత లేదని మంత్రి తెలిపారు. గ్యాస్ నిల్వలు సరిపడా ఉన్నాయని ఆయిల్ కంపెనీలు కూడా తెలియజేశాయని చెప్పారు. అయితే గ్యాస్‌ను పక్కదారి పట్టించడం, అక్రమంగా వాణిజ్య అవసరాలకు మళ్లించడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరించా ల్సిందిగా సూచించారు. జిల్లాల్లో గ్యాస్ ఏజెన్సీలు, డిస్టిబ్యూటర్ల వద్ద బుకింగ్స్, డెలివరీలు, పెండింగ్ అంశాలను నిరంతరం సమీక్షించాలని జాయింట్ కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అనుమానాస్పద లావాదేవీలు లేదా సరఫరాలో అక్రమాలు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. మంత్రి మాట్లాడుతూ.. గ్యాస్ కొరతపై ప్రభుత్వం పూర్తిగా దృష్టి సారించిందన్నారు. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యామ్నాయ మార్గాలను కూడా అన్వేషిస్తున్నామని చెప్పారు. ఈ నెల 21న రావాల్సిన గ్యాస్ నౌక 25న చేరుతుందని కేంద్రం సమాచారం ఇచ్చిందని వెల్లడించారు. ప్రజలు అపోహలకు లోనుకాకుండా అవసరమైనంత మేరకే గ్యాస్ బుక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికంగా బుకింగ్స్ చేస్తే ఇతరులకు ఇబ్బందులు తలెత్తుతాయని హెచ్చరించారు. గ్యాస్ బుకింగ్స్ ఆన్‌లైన్ ద్వారానే చేయాలని, ఓటీపీ వచ్చిన తర్వాతే బుకింగ్ ఖరారవుతుందని తెలిపారు. బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే మీడియా కథనాల ఆధారంగా నిఘా పెంచినట్లు చెప్పారు. గృహ అవసరాల గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు మళ్లించే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అదేవిధంగా, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అర్బన్ ప్రాంతాల్లో పైప్డ్ గ్యాస్ విధానంపై పని జరుగుతోందని వెల్లడించారు. హోటల్స్, రెస్టారెంట్ల ప్రతినిధులతో త్వరలో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ముందుగా పాఠశాల హాస్టల్స్, ఆసుపత్రులకు గ్యాస్ సరఫరా ప్రాధాన్యను బట్టి ఇస్తామని చెప్పారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని కేంద్రం కిరోసిన్ సరఫరాను కూడా అనుమతించిందని, అవసరమైతే రాష్ట్రంలో మళ్లీ వినియోగంలోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు.

# నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

అకాల వర్షాలతో పంట దెబ్బతిన్న రైతన్నలను ఆదుకుంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రైతన్నలు అధైర్యపడొద్దని.. అండగా ఉంటామని భరోసా కల్పించారు. అకాల వర్షాలతో పంట నష్టంపై సీఎం తన క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. అకాల వర్షాలతో సంభవించిన పంట నష్టంపై వరుసగా రెండో రోజూ సీఎం సమీక్షించారు. భారీ గాలులు, అకాల వర్షాలు, వడగళ్లతో దెబ్బతిన్న పంటల వివరాలను తెలుసుకున్నారు. 12 జిల్లాల్లోని 42 మండలాల్లో 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలకు నష్టం వాటిల్లిందని అధికారులు వివరించారు. వీటి విలువ రూ.40 కోట్లుగా అధికారులు తేల్చారు. 9 జిల్లాల్లో 48 మండలాల్లో 1,301 హెక్టార్లలో అరటి, బొప్పాయి, మిరప, కూరగాయలు, మామిడి, ఆరెంజ్, నిమ్మ పంటలు దెబ్బతినట్లు అధికారులు వెల్లడించారు. ఉద్యాన పంటల నష్టం విలువ రూ.22.68 కోట్లుగా అంచనా వేశారు. సీఎం చంద్రబాబుకు సబ్కా ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఉగాది కానుకగా తాము సైతం ఊహించని విధంగా సూక్ష్మ, చిన్న మధ్యతరగతి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారని హర్షం వ్యక్తం చేశారు. సుదీర్ఘంగా ఎదురు చూస్తున్న 2021 వివిధ మున్సిపాలిటీలలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేయడంపై సబ్కా మనస్ఫూర్తిగా స్వాగతిస్తోందని అన్నారు. అలాగే రోడ్ల పనులు చేసిన వారికి, డీఎంఎఫ్, ఎస్డీఎంఎఫ్, వివిధ రాష్టాల్లో్ర పనులు చేసిన వారికి బిల్లులు విడుదల చేశారని తెలిపారు. ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక సవాళ్లలో సైతం ఉగాది పండుగ సందర్భంగా నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రికి, మంత్రులకు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా బిల్లులు రాని కాంట్రాక్టర్లకు సైతం ఈ ఆర్థిక సంవత్సరంలోనే నిధులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

# ఓ ఇన్ ఫ్లుయెన్సర్ చేసిన రీల్ కు ప్రధాని మోదీ రిప్లయ్...

దువా పోస్ట్ చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ రీల్‌ను ప్రధాని తన స్టోరీలో పంచుకున్నారు. వివరాల్లోకి వెళితే, యువరాజ్ దువా తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ సరదా రీల్ చేశారు. తన తండ్రి ఎక్కువగా స్వీట్లు తింటున్నారని, ఆయనకు ఎంత చెప్పినా వినడం లేదని, కానీ ప్రధాని మోదీ మాటలకు ఆయన ఎంతో విలువిస్తారని పేర్కొన్నారు. "మోదీజీ, ఒక చిన్న విన్నపం. మీరు తదుపరి 'మన్ కీ బాత్' కార్యక్రమంలో చక్కెర వాడకం గురించి మాట్లాడితే, మా నాన్న స్వీట్లు తినడం తగ్గించవచ్చు. మేం చెబితే మాత్రం జిలేబీలు తినడం మానడం లేదు" అని దువా ఆ వీడియోలో హాస్యభరితంగా కోరారు. ఈ రీల్‌కు ప్రధాని మోదీ స్పందించారు. దువా రీల్‌ను తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ, "నేను ఆయన తండ్రినే కాదు, ప్రతి ఒక్కరినీ కోరుతున్నాను. చక్కెర వాడకాన్ని తగ్గించుకోండి, ఆరోగ్యంగా ఉండండి, సంతోషంగా జీవించండి!" అని సందేశం రాశారు. దీనితో పాటు, అధిక చక్కెర వినియోగం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, ఊబకాయం ముప్పు గురించి వివరిస్తూ ఓ గ్రాఫిక్‌ను కూడా పంచుకున్నారు. ఫిట్‌గా ఉండేందుకు యోగా చేయాలని సూచించారు. యువతకు సంబంధించిన అంశాలపై ఢిల్లీ కేంద్రంగా యువరాజ్ దువా చేసే కంటెంట్ సోషల్ మీడియాలో బాగా ప్రాచుర్యం పొందింది. తాజాగా ప్రధాని మోదీ ఆయన విజ్ఞప్తికి స్పందించిన తీరు, ఆరోగ్య సందేశం ఇవ్వడంపై నెటిజన్ల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# ఊరూర ఉగాది పర్వదినం.



-కరువైన ఊయలలు

**కొత్తపల్లి – నంది పత్రిక:** మండలంలోని అన్ని గ్రామాలలో ఊరూర ఉగాధి పర్వదినాన్ని ప్రజలు గురువారం సంబరాలతో జరుపుకున్నారు. వేకుజాము నుంచే మహిళలు, యువతులు, అభ్యంగ స్నానాలు ఆచరించి ఉపవాసంతో గ్రామాలలోని ఆలయాల్లో వివిధ దేవతా మూర్తులకు నైవేధ్యాలు సమర్పించి, కాయకర్పూరం సమర్పించి విశేష పూజలు చేసుకోన్నారు. కొత్తపల్లి గ్రామంలో శ్రీ పార్వతిదేవి సమేత శ్రీ తాండవ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో, శ్రీ రామాలయంలో గర్భాలయంలో కొలువుదీరిన శ్రీ తాండవ మల్లేశ్వర స్వామి వారికి ఆలయంలో అభిషేక పూజలు, శ్రీ పార్వతి దేవి అమ్మవారికి కుంకుమార్చన పూజలు పురోహితులు జరిపించారు. సీతారామ లక్ష్మణ స్వామి వారికి అభిషేకపూజలు, కుంకుమార్చన విశేషపూజాక్రతువులు నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవణం గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ పురోహితులు యాదవేని లక్ష్మీ నరసయ్య శర్మ ఆలయ అర్చకుడు మల్లికార్జున ఆచారలు, పంచాంగ శ్రవణం రాజాది నవనాయక శుభ ఫలితములు చెప్పడం జరిగింది.

**కరువైన ఊయలలు....** ఉగాది పర్వదినం అంటేనే తెలుగు నూతన సంవత్సరమే కాకుండా ఊయలలకు ఎంతో ప్రసిద్ధి. గ్రామాలలో చిన్న, పెద్ద, ముసలి, ముతక వరకు ఆడ, మగ భేధం లేకుండా సంప్రదాయానుసారంగా పెద్ద వృక్షాల కొమ్మలకు పెద్ద పెద్ద మోకు తాడులను ఉపయోగించి కనీసం అంటే మూడురోజుల పాటు సంబరంగా ఊయలలు ఊగేవారు.. ప్రస్తుతం ఇప్పుడు ఆ సంప్రదాయం కరువైంది. గ్రామాలలో ఎక్కాడా ఏ చెట్టుకొమ్మకు ఊయలలు కనిపించడంలేదు. మారుతున్న కాలానుగుణంగా ప్రజలు రానురాను దేశ సంప్రదాయాలను కూడా. మార్చుకుంటున్నారు అనడంతో ఎటువంటి ఆతిశయోక్తి లేదు. ఏది మరిచిన దేశ సంప్రదాయాలను, కట్టుబాట్లను మంచి పోకూడదని పెద్దలు తెలుపుతున్నారు



## జలాధీవాసం వీడుతున్న సంగమేశ్వరాలయం

-ప్రాచీన సంగమేశ్వరాలయ గర్భాలయ ద్వారంనకు మామిడి తోరణం

-నీటిలోని వేపదారు శివలింగానికి అభిషేకం చేసిన ఆలయ పురోహితుడు.



**కొత్తపల్లి – నంది పత్రిక:** 8 నెలలుగా కృష్ణాజలాలలో జాలాధీవాసం అయిన ప్రాచీన సంగమేశ్వరాలయం పూర్తిగా జలాధీవాసం వీడనున్నాడు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నీటి మట్టం 885 అడుగుల నుంచి 840 అడుగులకు చేరుకుంది. దీంతో గురువారం ప్రాచీన సంగమేశ్వరాలయ ప్రాంగణంలో మోకాలిలోతు నీరు ఉంది. మరో 2 రోజుల్లో పూర్తిగా ఆలయంలో నీరు మొత్తం పోతుందని ఆలయ పురోహితుడు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు. నీరు తగ్గడంతో ప్రాచీన సంగమేశ్వర గర్భాలయ ద్వారమునకు ఆలయ పురోహితుడు మామిడి తోరణంను ఉగాధి పర్వదినం సందర్భంగా కట్టారు. పక్కన ఉన్న దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. మోకాలిలోతులో ఉన్న వేపధారు శివలింగానికి కృష్ణాజలాలతో అభిషేకం నిర్వహించి, మంగళహారతి ఇచ్చారు. మరో రెండురోజుల్లో నీరు మొత్తం పోతుందని పేరుకుపోయిన బురదను తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని పురోహితులు చెప్పారు.

## ఇంటర్ ఫస్ట్ ఇయర్ ప్రవేశం కొరకు ధరకాస్తులు చేసుకోండి.

ఎపి. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియ దాస్.



**బేతంచెర్ల మార్చి 20 ( నందిపత్రిక ).** బేతంచెర్ల మండలం గోరుమాను కొండ గ్రామ పరిధిలోగల ఎపి. మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల నందు,మొదటి సంవత్సరం ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం లో ప్రవేశం కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి.మరియా దాస్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 మార్చి 18వ తేదీ నుంచి 2026 ఏప్రిల్ 30వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా విద్యార్థులు తమ దరఖాస్తులను సమర్పించ వచ్చని, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా,ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ మీడియంలో ఎం.పీ.సీ,బై.పీ.సీ, ఎం.ఈ.సి సి.ఇ.సి. అనే నాలుగు గ్రూపులలో ప్రవేశం కల్పిస్తామని 2026 మే 5.వ తారీఖు నాడు మెరిట్ లిస్టు ప్రకటించి, 2026 మే 6.వ.తేదీ నాటికి సెలక్షన్ లిస్ట్ ప్రకటిస్తామని,సెలెక్ట్ అయినటువంటి విద్యార్థులకు జూన్ 1వ తేదీ నుంచి కళాశాలలో రెగ్యులర్ క్లాసెస్ నిర్వహిస్తామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో ఇంటర్మీడియట్ చదువుతున్నటువంటి విద్యార్థులకు ఐఐటీ,ఎన్ఈఈటి, ఎంసెట్ కోచింగ్ ఇవ్వడంతో పాటు విద్యార్థులకు ఇంటర్మీడియట్ టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్ ను కూడా,ఉచితంగానే సరఫరా చేస్తూ మధ్యాహ్న భోజనం కూడా అందించడం జరుగుతుందని, దూర ప్రాంతం నుంచి వస్తున్నటువంటి బాలికలకు హాస్టల్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలియజేశారు. కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతుందని, ఆఫ్లైన్ ద్వారా అప్లికేషన్ల స్వీకరణ జరగదని తెలిపారు.కాబట్టి విద్యార్థులు ఏప్రిల్ 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగాప్రిన్సిపాల్ మరియ దాస్ తెలియజేశారు.

# ప్రమాదం పొంచి ఉన్న... రక్షణ చర్యలు శూన్యం..



### బిళ్ళలాపురంలో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు, ట్రాన్స్ఫర్లు, స్తంబాలు.. పట్టించుకోని విద్యుత్ అధికారులు

**నంద్యాల రూరల్, మార్చి20, (నంది పత్రిక):–** నంద్యాల మండలంలోని బిల్లలాపురం గ్రామంలో విద్యుత్ సౌకర్యం మెరుగుపరిచేందుకు అధికారులు చేపట్టిన చర్యలు అభినందనీయమే. కానీ క్షేత్రస్థాయిలో సరైన భద్రత ప్రమాణాలు పాటించకపోవడం ఇప్పుడు ప్రజల ప్రాణాల మీదకు తేస్తోంది. గ్రామంలోని కొత్తగా విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసి, త్రీ ఫేస్ విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు సంతోషం నెలకొంది. అయితే ట్రాన్స్ఫర్లను నెలకొల్పె తీరు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది.

**రోడ్డు ను అనుకొని మృత్యుపాశాలు..** సాధారణంగా ట్రాన్స్ఫర్లను జనావాసాలకు, ప్రధాన రహదారులకు నిర్ణయిత దూరంలో మరియు రక్షణ గోడల మధ్య ఏర్పాటు చేయాలి. కానీ బిల్లలాపురం గ్రామంలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. గ్రామంలోని సిమెంట్ మరియు తారు రోడ్డును ఆనుకొని ఈ ట్రాన్స్ఫార్మర్ బిగించారు. ముఖ్యంగా రాత్రివేళలో అటుగా వెళ్లే వాహనదారులకు ఇది ప్రమాదకరంగ మారింది.

**ప్రమాదకరంగా మారిన తక్కువ ఎత్తు..** ముఖ్యంగా గ్రామంలో ప్రధాన రహదారిని ఆనుకొని ట్రాన్స్ఫర్ ను బిగించారు. ఇవి చాలా తక్కువ ఎత్తులో ఉండటంతో పాటు రోడ్డు పక్కన ఉండటంతో అటుగా వెళ్లే పశువులకు , ఆడుకుంటున్న చిన్నపిల్లలకు ఇది ప్రమాదకరంగా మారింది. దీంతో గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రక్షణ కవచం ఏది..** సాధారణంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ ఇనుప ఫెన్సింగ్ లేదా ప్రహరీ వంటి రక్షణ వలయం ఉండాలి కానీ ఇక్కడ అవేమీ లేకుండానే విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ఇది అద్దం పడుతుంది. అనుకొని ప్రమాదం జరిగి ప్రాణం నష్టం సంభవిస్తే, ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**అధికారులకు విన్నపం..** అనుకోని ప్రమాదాలు సంభవించక ముందే విద్యుత్ శాఖ ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు పక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ చుట్టూ రక్షణ కంచెను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని గ్రామంలోని ప్రజలు కోరుకుంటున్నారు .ప్రజల భద్రత దృష్ట్యా ఈ సమస్యను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు...

**ప్రమాదం జరగకముందే అధికారులు మేలుకోవాలి..**

**--నక్క జయన్న, బిళ్ళలాపురం**




గ్రామం లో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామంలోని వీధులలో ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. వీధులలో నిత్యం ప్రజలు, చిన్నపిల్లలు సంచరిస్తుంటారు. ఏదైనా ప్రమాదం జరగకమునుపే అధికారులు మేలుకొని గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలను సరిచేయాలి.

## దివ్యాంగులకుఒక వరం ఉచిత బస్సు ప్రయాణం.



**బేతంచెర్ల మార్చి 20 ( నందిపత్రిక ).** ఆంధ్ర ప్రదేశ్ కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం ను అమలు చేయడం అంటే వారికి ఒక వరం లాంటిదని స్ఫూర్తి దివ్యాంగుల స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు పీట్ల మద్దిలేటి,కార్యదర్శి రాముడు తెలిపారు. దివ్యాంగులకు ఇచ్చిన హామీని నేర వేర్చిన ప్రభుత్వం నకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధీర్ఘంగా దివ్యాంగులు పోరాట ఫలితంగా, ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా సాధించు కుంటున్నామని తెలిపారు.దివ్యాంగులు కలిసి పోరాటాలు చేయడం వల్ల మంచి ఫలితాలు రాబట్టు కొనుచున్నామని అన్నారు.ఉచిత బస్సు పథకం లో దివ్యాంగులతో పాటు, వారివెంట వచ్చే సహాయకులకు 50 % రాయితీతో ఈ దివ్యాంగ శక్తి పథకం ఉగాది పండుగనాడే అమలు చేయడం మంచి శుభపరిణామం అని,స్ఫూర్తి దివ్యాంగుల స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు శకుంతల, మద్దమ్మ, సురేష్,రామమోహన్,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి బుగ్గన.



వైసిపి కార్యాలయంలో విహెచ్ పి క్యాలండర్ ఆవిష్కరణ.

వైసిపి నాయకుల కార్యకర్తలతో సమావేశం.

**బేతంచెర్ల మార్చి 20 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణానికి చెందిన పారిశ్రామికవేత్త కానాల రమణారెడ్డి అనారోగ్యంతో గత నెల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శుక్రవారం వారి ఇంటి దగ్గరికి వెళ్లి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే బేతంచెర్ల భారత్ గ్యాస్ ఎజన్సీస్ బుగ్గన రమణారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ కోలుకున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి బుగ్గన రమణారెడ్డి ఇంటికి వెళ్లి, ఆయన ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు.తగు సూచనలు ఇచ్చారు. అనంతరం వైఎస్ ఆర్సిపి కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అందరినీ పేరు పేరున ఆప్యాయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మరియు విశ్వ హిందూ పరిషత్ వారి తెలుగు క్యాలెండర్లను విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బుగ్గన చంద్రమౌళీశ్వర్ రెడ్డి,హరికృష్ణ తో కలిసి మాజీ మంత్రి బుగ్గన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి, మండల వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తుజావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానం మాజీ చైర్మన్



సిహెచ్.లక్ష్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, బేతంచెర్ల టౌన్ వైసిపి కన్వీనర్ ఎస్.పిట్టల జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు ఇబ్రహీం, వైబి.శేఖర్ రెడ్డి, సలీం,గొర్మానుకొండ గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,వైసీపీ నాయకులు మనుమోహన్ రెడ్డి,మల్దిరెడ్డి,పిక్కిలి మనోహర్ నాయుడు,అరివేటి చంద్రశేఖరయ్య,ఆర్.టి.ఐ వింగ్ రాఘవేంద్ర రెడ్డి, బేతంచెర్ల టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, పబ్లిసిటీ వింగ్ వలి భాషా, శాలి బేగ్, మండల ప్రధాన కార్యదర్శి చిన్నఎద్దులన్న, మహేష్, మహబూబ్, నవీన్,ఎస్ఎస్ఎస్ ఖాజా పాల్గొన్నారు.



## యువతకు క్రీడలు ఎంతో అవసరం

**బేతంచెర్ల మార్చి 20 ( నందిపత్రిక).** యువత మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని బేతంచెర్ల మండలం బలపాలపల్లె గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలూరు శ్రీనివాస్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు పోలూరు విజయ రాఘవరావు,తెలుగుదేశం పార్టీ జిల్లా పార్లమెంటరీ నిర్వాహక కార్యదర్శి ఉన్నం సుధాకర్,ఉన్నం జీవన్ చౌదరి,మాదినేని నారాయణస్వామీలు అన్నారు. శుక్రవారం బలపాలపల్లె గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని, టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా,ఎక్కువగా క్రీడల వైపు మొగ్గుచూపుతూ,పుట్టిన ఊరికి,కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలిపారు.బలపాలపల్లె గ్రామంలోని క్రీడాకారులకు మా సహాయ సహకారాలు అందించడానికి,మేము ఎల్లప్పుడు ముందుంటామని వారు తెలిపారు.క్రికెట్ టోర్నమెంట్ కు సహకారం అందించిన వారందరికీ క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటి ఆధ్వర్యంలోశాలువలతో,పూలమాలలతో సత్కరించడం జరిగింది.క్రికెట్ టోర్నమెంట్ ఆడడానికి సుమారు 22 టీములు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోలూరు శ్రీకాంత్ చౌదరి,తెలుగుదేశం పార్టీ 226,227,బూత్ ఇంచార్జ్ లు పోనారపు భాస్కర్, రాచపోగుల ఈశ్వరయ్య,క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్లు ఓబిగారి శివమల్లేష్, గౌరిగాళ్ల మనోహర్,గిత్త మధు,ముద్దవరం ప్రకాశం, పోలూరు రామ్ కిషోర్, జవాజీ శేఖర్,బలపాలపల్లె గ్రామం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పేరం సుదర్శన్ రెడ్డి,లతో పాటు బలపాలపల్లె గ్రామంలోని యువత అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## ఉగాది సందడి

**బండిఆత్మకూరు నంది పత్రిక మార్చి 20 :** బండి ఆత్మకూరు మండలంలో ఉగాది పండుగ సంబరాల సందడిగా సాగింది. గ్రామాలలో ఎడ్ల బండ్లు కట్టుకొని చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా రంగులు చల్లుకుంటూ పిల్లలు పెద్దలు సందడి చేశారు. డప్పుల సందడుల మధ్య చిందులేసుకుంటూ గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. చైత్ర శుద్ధ చైత్ర శుద్ధ పాడ్యమి రోజున జరుపుకునే ఈ ఉగాది పండుగ వసంత కాలపు ప్రారంభాన్ని కొత్త శకారాంభాన్ని సూచిస్తుంది. ఉగాది పండుగ రోజున ఉగాది పచ్చడి,పంచాంగ శ్రవణం కొత్త పనులకు శ్రీకారం చుట్టడం ప్రధాన సంప్రదాయాలు. ఉగాది పచ్చడి కి సంబంధించి చెప్పుకుంటే తీపి,పులుపు,కారం, ఉప్పు,చేదు,వగరు సమ్మేళనంతో చేసే ఈ పచ్చడి జీవితంలోని వివిధ భావోద్వేగాలను సమానంగా కష్టసుఖాలను స్వీకరించాలని బోధిస్తుంది. పండగ రోజున కొత్త బట్టలను ధరించడం ఇల్లను అందంగా అలంకరించడం ఉగాది ఆరంభమైన రోజుగా పదిగనించబడుతుంది ఆచరణ పరంగా ఉగాది మనిషి జీవితానికి నియమ శీలతను నేర్పుతుంది. పెద్దలను దర్శించి ఆశీర్వాదాలు తీసుకోవడం ద్వారా కుటుంబం మరింతగా బలపడతాయని పెద్దలు చెబుతూ ఉంటారు. సంప్రదాయ బద్ధంగా ఈ పండుగను మండలంలో అన్ని గ్రామాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతలను సందర్శించి నైవేద్యాలు సమర్పించి తమ మొక్కుబడులను తీర్చుకున్నారు.





# ముఖ్యమంత్రి పర్యటనలో అప్రమత్తంగా ఉండండి.





### ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 20 నంది పత్రిక** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజులు పాటు తిరుపతి, తిరుమల పర్యటన ఉండడంతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులందరూ అప్రమత్తంగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారుల ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించనున్న మార్గాలలో జరుగుతున్న ఏర్పాట్లు, పారిశుద్ధ్య పనులను శుక్రవారం ఉదయం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మార్చి 20,21 తేదీల్లో ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా తిరుపతి, తిరుమల కు రానున్నారని, ముఖ్యమంత్రి పర్యటన మార్గాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే రోడ్లపైన ఎటువంటి గుంతలు లేకుండా చూడాలని, డివైడర్ల మధ్యలో మొక్కలు కత్తిరించాలని, రోడ్డు పక్కన మట్టి, విరిగిన చెట్ల కొమ్మలు లేకుండా శుభ్రం చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలిపిరి, జూ పార్కు రోడ్ల పక్కన ఎటువంటి దుకాణాలు పెట్టకుండా చూడాలని తెలిపారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మధు, డిసిపీ దేవి కుమారి, ఏసీపీ లు పార్వతి ప్రియ, మూర్తి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.



# ఎన్నికల జాబ్ క్యాలెండర్ హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 20, నంది పత్రిక** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు ఎన్ని కష్టాలు వున్నప్పటికీ జాబ్ క్యాలెండర్ విడుదల చేసిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. గురువారం పట్టణంలోని తమ నివాసంలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను, నిరుద్యోగ యువతీ యువకులను జాబుల పేరుతో నిండా ముంచారన్నారు. నారా లోకేష్ పాదయాత్రలో నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలు, రైతుల సమస్యలు విన్నారన్నారు. గత ప్రభుత్వంలోలాగా కాకుండా కూటమీ ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు, నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలను పరిష్కరీస్తున్నా రన్నారు. ఉగాది, రంజాన్ పండుగ సందర్భంగా మంత్రి నారా లోకేష్ జాబ్ కాలండర్ రిలీజ్ చేయడం జరిగిందన్నారు. మొదటి జాబ్ క్యాలెండర్లో 15వేల ఉద్యోగాలు, రెండవ జాబ్ క్యాలెండర్లో పదివేల ఉద్యోగాలకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల స్వల్ప కాలంలోనే సుమారు 6,28,347, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి, నిరుద్యోగ యువతీ యువతకు అండగా నిలిచిందన్నారు.

అందుకు ప్రజలందరి తరపున మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అంతే కాకుండా ఆళ్లగడ్డ ప్రాంతంలో ఇచ్చిన మాట ప్రకారం 5 వేల ఉద్యోగాలకు గాను ఇప్పటికే 700 ఉద్యోగాలు ఇప్పిచ్చడం జరిగిందన్నారు. వైసీపీ నాయకులు అసెంబ్లీకి రారు కానీ ప్రభుత్వం ఇచ్చే జీతాలు మాత్రం కావాలి అని విమర్శించారు. గత ప్రభుత్వం ప్రజలకు ఏమి చేయలేదనీ అందుకే వైసీపీ నీ ప్రజలు నమ్మలేదు కాబట్టే దారుణమైన ఫలితాలు ఇచ్చారని ఆమె తెలిపారు.

# కూటమి సర్కార్ కు రెండేళ్లు.. నిరుపేదలకు అందని ఇళ్ల స్థలాలు!






### తహసీల్దార్ కార్యాలయం వద్ద ఈనెల 24 వ తారీఖున జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అని గోడపత్రికలను విడుదల చేసిన సిపిఐ నాయకులు

**నంద్యాల ప్రతినిధి. మార్చి 20 . (నంది పత్రిక ):**ఎన్నికల హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు విమర్శించారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల సాయం అందించకపోవడాన్ని నిరసిస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈ నెల 24న తహసీల్దార్ కార్యక్రమం వద్ద చేపట్టబోయే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.శుక్రవారం నంద్యాల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో పట్టణ సమితి ఆధ్వర్యంలో, పట్టణ నాయకుడు డి. శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ధర్నాకు సంబంధించిన గోడపత్రికలను ముఖ్యఅతిథిగా పాల్గొని అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఊరూరా తిరిగి నిరుపేదలందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ఆర్భాటంగా ప్రకటించి, అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఆ ఊసే ఎత్తకపోవడం దారుణమన్నారు. గతంలో సిపిఐ ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతంలో ఇళ్లు లేని లబ్ధిదారులతో 3 వేల మందికి పైగా స్వీయ అర్జీలు ఇప్పించడం జరిగిందని, అప్పట్లో అర్హులైన వారిని గుర్తిస్తామని చెప్పి ఇప్పుడు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. పట్టణ ప్రాంతాల్లో అద్దె ఇళ్లలో నివసిస్తున్న పేదల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, అందుకే గతంలో అర్జీలు ఇచ్చిన లబ్ధిదారులందరినీ కలుపుకొని ఈ నెల 24న రాష్ట్ర సమితి పిలుపు మేరకు నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఒకవేళ 24వ తేదీ ధర్నా తర్వాత కూడా కూటమి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే, నంద్యాల పట్టణంలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. పేదల పక్షాన సిపిఐ నిరంతరం పోరాడుతుందని, హామీలు నెరవేర్చే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాముడు, సిపిఐ నాయకులు మురళీధర్, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ, సరోజమ్మ, రమిజా, రవణమ్మ తో పాటు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సంఘమిత్ర సేవా సమితి వారి ఆధ్వర్యంలో బాలమేళా వార్షికోత్సవం

**నంద్యాల ప్రతినిధి. మార్చి 20 . (నంది పత్రిక ):**ఉపేక్షిత బస్తీలలో నివసించే పిల్లలను, మంచి పౌరులుగా తీర్చిదిద్ది, భరతమాత సేవలో పాలు పంచుకోవాలన్నదే మా సంఘమిత్ర ప్రధాన లక్ష్యంగా అందులో భాగంగా ఈనెల 22వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు వైయస్సార్ కళ్యాణ మండపం ప్రథమనంది, నంద్యాల నందు మా అభ్యాసికల బాలమేళా వార్షికోత్సవం జరుగునని సంఘమిత్ర అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సకుటుంబంగా విచ్చేయవలసినదిగా మాకు సహాయ సహకారాలతో, అండదండలతో, ఆదరాభిమానాలతో అభిమానిస్తున్న దాతలకు, శ్రేయోభిలాషులకు ఇవే మా సంఘమిత్ర కార్యవర్గ సహృదయంగా ఆహ్వానిస్తున్నది. నంద్యాలలో సంఘమిత్ర సేవా సమితి నిరాశ్రిత బాలల ఆవాసము ఉచిత విద్యా గృహము చెంచుల కోసం డాక్టర్స్ మహిళా విభాగం సహాయ సహకారాలతో సంచార వైద్యశాల, పర్యావరణ సమాజ శ్రేయస్సు కోసం ప్లాస్టిక్ వాడడం నిరోధించడం లో భాగంగా, "పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత" భాగంలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేయడం, ఉపేక్షిత బస్తీలలో అభ్యాసి గల పేరుతో విద్యా, వైద్యం, ఆరోగ్య అవగాహన, సంస్కృతి, సాంప్రదాయాల మీద ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు, కే.మహేశ్వర రెడ్డి , ప్రధాన కార్యదర్శి కర్నాటి నాగ సుబ్బారెడ్డి సహ కార్యదర్శి కరణం సుందర రావు ,సంఘటన కార్యదర్శి శ్రీమతి సిరిగిరి జయశ్రీ , సభ్యులు డివి అశోక్ కుమార్ పి వెంకటేశ్వరమ్మ , వి వెంకట రమణయ్య,రామాంజనేయులు , ప్రచార ప్రము ఖ చింతలపల్లి వాసు పాల్గొన్నారు.




# ఘనంగా నటభూషణ్ శోభన్ బాబు 18వర్ధంతి



**నంద్యాల ప్రతినిధి. మార్చి 20 . (నంది పత్రిక ):**నంద్యాల శోభన్ బాబు సేవ సమితి ఆధ్వర్యంలో సెక్రటరీ దాసరి చింతలయ్య, ముఖ్య అతిథిగా చింతల మోహన్ రావు ఆయన చిత్రపటమునకు పూల మాల వేసి ఆనాడు ఆయన నటించిన చిత్రాలు వీర అభిమన్య దేవత, ముందడుగు, కార్తిక దీపము, జేబు దొంగ, మల్లె పువ్వు, ఏవండీ అవిడ వచ్చింది, చిత్రాలు దాసరి చింతలయ్య మాట్లాడుతూ ఈ మధ్య డిసెంబర్ నెలలో హైదరాబాద్ లో ఆయన నటించిన సినిమా సూపర్ హిట్ అయిన సురేష్ ప్రొడక్షన్ నిర్మాత సురేష్ బాబు సోగ్గాడు 50, సవంచరాలు పండుగ శోభన్ బాబు అభిమానుల మధ్య జరుపుకోవడయజరిగింది అని ఆయన అన్నారు అన్నాడు.మహిళ నాయకుడు కుటుంబచిత్రాలు ఇద్దరు మహిళలు మధ్య నటించిన నాయకుడు గా అన్నాడు పెళ్లి సంబంధాలు పోతే శోభన్ బాబు లాంటి అందగాడు పెళ్లి కొడుకు ను కోరుకునే వారు అని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో సెక్రటరీ దాసరి, చింతలయ్య, ఉపాధ్యక్షులు జానకి రామ్, లక్ష్మీ మైఃగౌడు, అల్లభాకస్, పుష్ప రాజు, డ్రైవర్ భాష, ఐ యు బు, మొదలగు శోభన్ బాబు అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు..పాల్గొన్న ప్రముఖులు..

**దేశ, రాష్ట్ర హిందూ సోదర, సోదరీమణులకు,ముస్లిం సోదర,సోదరీమణులకు ఉగాది మరియు అడ్వాన్స్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్..**





**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 20 ( నంది పత్రిక )** పట్టణంలోని ఫాతిమా నగర్ లోని ఇక్రా ఉర్దూ, తెలుగు,ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ ఆధ్వర్యంలో పవిత్రమైన రంజాన్ సందర్భంగా ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసమైనదని ఈ నెలలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పుణ్య కార్యక్రమాలు నిర్వహిస్తారని ఉపవాసాలు ఉంటారని ఖురాన్ పట్టణం చదివి వాటిని ఆచరిస్తారని పేదలకు సహాయ సహకారాలు అందించాలని పేదలను ఆర్థికంగా ఆదుకునేటువంటి విధానాన్ని రంజాన్ మాసం నేర్పుతుందని కేవలం పుణ్య కార్యక్రమాలు చేసేటువంటి అలవాటు చేసుకునే అవకాశం ఉంటుందని అదేవిధంగా ఇఫ్తార్ విందుకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ముస్లిం లకు పెద్దపీట వేసేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని చంద్రబాబు నాయుడు పాలనలోనే రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కూటమి పాలతోనే సాధ్యమవుతుందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగిందిని అందులో భాగంగా ఇమాం, మౌజన్లకు ఉన్న బకాయిలను విడుదల చేయడం జరిగిందని కానీ గత ప్రభుత్వం ముస్లింలకు మొండి చేయి చూపించిందని నేడు కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ముస్లింలకు పెద్దపీట వేస్తున్నదిని ఉర్దూ అకాడమీ భవనాలు కావచ్చు, హజ్ హౌస్ లు కావచ్చు, ఉర్దూ మెటీరియల్ కావచ్చు,ఉర్దూ కాలేజీలు కావచ్చు ఇలా చాలావరకు మైనారిటీలకు కూటమి ప్రభుత్వం అండగా నిలచిందని ఈ విదంగా ముస్లీం మైనారిటీలకు ఎన్నోరకాల సంక్షేమ పథకాలను అందించిందని అన్నారు.

# ప్రతి గురువారం ఎముకలు, కీళ్ల ఉచిత ఓపిడి సేవలు: డాక్టర్ మహమ్మద్ రఫీ

**విజయవంతంగా ముగిసిన నెల రోజుల ఉచిత ఎముకలు, కీళ్ల వైద్య శిబిరం**

**నెల రోజులలో రెండు వేలకు పైగా రోగులకు ఉచిత ఓ పి డి చికిత్సలు అందించిన ఎముకలు, కీళ్ల వైద్యనిపుణులు డాక్టర్ మహమ్మద్ రఫీ**

**డాక్టర్ మహమ్మద్ రఫీ ని ఘనంగా సత్కరించిన ఐఎంఏ నంద్యాల**




**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 20 ( నంది పత్రిక )** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాల శాఖ కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ రంజాన్ మాసం పురస్కరించుకుని ఫిబ్రవరి నెల 18వ తేదీ నుండి ఈనెల 20 వ తేదీ వరకు నెల రోజులు పైగా పద్మావతి నగర్ మెయిన్ రోడ్డు లో ఉన్న జి.ఎస్.ఆర్. ఆస్పత్రిలో ఎముకలు కీళ్ల ,ఓపిడి సేవలు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో శుక్రవారం జి.ఎస్.ఆర్. ఆస్పత్రిలో జరిగిన అభినందన కార్యక్రమంలో జాతీయ ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావులు డాక్టర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ అరిఫా బాను దంపతులను శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ గత నెల రోజులలో రెండు వేల మందిపైగా రోగులకు ఉచిత ఎముకలు, కీళ్ల ఓపిడి చికిత్సలు అందించడం జరిగిందన్నారు. అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా అందజేశామని, 40 మందికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహించామని తెలిపారు. చాలామంది పేదలు భవిష్యత్తులో తరచూ చూపించుకోవలసిన అవసరం ఉన్నవారు ఉండడంతో, ఇకపై ప్రతి గురువారం జి ఎస్ ఆర్ ఆస్పత్రిలో ఎముకలు ,కీళ్ల ఓపిడి చికిత్సలు ఉచితంగా అందరికీ అందిస్తామని ప్రకటించారు. ఇది నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ డాక్టర్ మహమ్మద్ రఫీ నెల రోజులపాటు ఉచితంగా ఓపిడి చికిత్సలు అందించడం ప్రశంసనీయమన్నారు. ప్రతి గురువారం నిరంతరంగా ఉచిత ఎముకలు, కీళ్ల ఓపిడి చికిత్సలు అందజేయడానికి ముందుకు రావడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ ఆర్ ఆసుపత్రి మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆరీఫా బాను,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగపై ప్రత్యేక కార్టూన్

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 20 నంది పత్రిక** రంజాన్ మాసం ఉపవాస దీక్షలు నమాజులు ధన ధర్మాలు చేసిన వారు పండగ రోజు వచ్చే నమాజు కంటే ముందుగానే బంధువులతో తెగతెంపులు చేసుకున్న వారు బంధువులతో మాట్లాడడం తల్లిదండ్రుల ఎడల దూరంగా ఉండేవారు తల్లిదండ్రులతో కలవడం మరియు తమలో ఉన్న ఈర్ష్యా ద్వేషాలు వదిలి మంచి ప్రవర్తనతో వచ్చినప్పుడు వాళ్ళ యొక్క పుణ్యఫలాలు అల్లా పండగ రోజు అంగీకరిస్తాడని ప్రవక్త గారు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు



# పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్లో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు వైభవంగా నిర్వహణ







### జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన .. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 20 నంది పత్రిక** తెలుగువారి నూతన సంవత్సరం అయిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా కేంద్రం భీమవరంలో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించబడినాయి. కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో పండుగ వాతావరణంలో సాహితీవేత్తలు, పండితులు, కళాకారుల సమక్షంలో కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తెలుగు సంస్కృతిలో ఉగాది పండుగకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఉగాది పచ్చడిలోని షడ్రుచులు తీపి, పులుపు, కారం, ఉప్పు, చేదు, వగరు మన జీవితంలోని సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో స్వాగతం పలికారు. అనంతరం విద్యాశాఖ అధికారి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్‌లతో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఈమని రామచంద్ర సోమయాజులు ఘనపాటి పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివరిస్తూ ప్రస్తుత సంవత్సరం సుభిక్షంగా ఉండబోతోందని, దేశ రక్షణ మరియు సాంకేతిక రంగాలు బలోపేతం అవుతాయని తెలిపారు. పరమేశ్వరుడు, అమ్మవారిని భక్తితో ఆరాధించడం ద్వారా విశేష ఫలితాలు పొందవచ్చని, గోపూజ మరియు హరినామ సంకీర్తన ప్రాముఖ్యతను వివరించారు. ఈ సంవత్సరం సువర్ణాన్ని దానం, గోపూజ చేస్తే మంచిదని తెలియజేశారు. అలాగే ఈ సంవత్సరం యమునా నది పుష్కరాలు జూలైలో వస్తాయని తెలిపారు. భీమవరానికి చెందిన వైష్ణవి మాణికంఠ కూచిపూడి అకాడమీకి చెందిన చిన్నారుల నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. భీమవరం జే ఎల్ బి మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు అష్ట దిగ్గజ కవులు పాత్రలు పోషిస్తూ నిర్వహించిన "భువన విజయం" సాహిత్య కార్యక్రమం సమావేశంలో ఉన్న కవులు కళాకారులను ప్రేక్షకులు విశేషంగా ఆకట్టుకుంది. ఉగాది వేడుకల సందర్భంగా వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన కవులు, రచయితలు, కళాకారులను దుశ్శాలువాలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు. తెన్నేటి లక్ష్మీ నరసింహ మూర్తి, డాక్టర్ గుత్తి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, డాక్టర్ పింకీ విజయ్ కుమార్ నిర్వహించిన కవి సమ్మేళనంలో ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ తరపున అర్చకులు, వేద పండితులను సత్కరించారు. అనంతరం వేద పండితులు జిల్లా కలెక్టర్‌కు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి. శివన్నారాయణ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ హరి సూర్య ప్రకాష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి కె.అప్పారావు, జిల్లా స్వర్ణ గ్రామ స్వర్ణ అవార్డు అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి సూరిబాబు, డిప్యూటీ తహసిల్దార్ మద్రపు సన్యాసిరావు, సాహితీవేత్తలు, పండితులు, కళాకారులు, ఇతర అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# గృహ గణన విజయవంతం గా అమలు కావాలంటే ప్రాథమిక స్థాయి నుంచి పటిష్టమైన ఏర్పాట్ల అవసరం

## జిల్లా రెవెన్యూ అధికారి బి శివన్నారాయణ రెడ్డి



**భీమవరం: బ్యూరో చీఫ్ మార్చి 20, నంది పత్రిక** జిల్లాలో గృహ గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా, సమయపాలనతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డీఆర్ఓ చాంబర్ నుంచి శుక్రవారం తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహగణన కార్యక్రమం విజయవంతంగా అమలు కావాలంటే ప్రాథమిక స్థాయి నుంచి పటిష్టమైన ఏర్పాట్లు అవసరమని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలం, మున్సిపాలిటీలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు మరియు ఇతర క్షేత్ర స్థాయి సిబ్బందిని తక్షణమే నియమించాలని సంబంధిత ఇంచార్జ్ అధికారులను ఆదేశించారు. నియామక ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తి చేసి, పనుల విభజనను స్పష్టంగా చేపట్టాలని సూచించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో సిబ్బందికి ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ శిక్షణలో గృహ గణన విధానం, డేటా సేకరణ విధి, ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలు మరియు వాటి పరిష్కారాలపై సమగ్ర అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు మరియు క్షేత్ర స్థాయి సిబ్బంది పనితీరును ఆయా మండలాల ఇంచార్జ్ అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. గృహ గణన ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా, ఖచ్చితమైన సమాచార సేకరణ జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గృహ గణన కార్యక్రమం నిర్ణయించిన గడువులోపు పూర్తయ్యేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్లక్ష్యం సహించబడదని, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. అలాగే, ప్రజలు గృహ గణన సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించి, సరైన మరియు నిజమైన సమాచారాన్ని అందించాలని కోరారు. ప్రభుత్వ ప్రణాళికలు సమర్థవంతంగా అమలుకావడానికి గృహ గణన కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉగాది కానుకగా యువతకు జాబ్ క్యాలెండర్

## - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి బ్యూరో చీఫ్, మార్చి 20: నంది పత్రిక** రాష్ట్ర యువతకు ఉగాది పండుగ సందర్భంగా కూటమి ప్రభుత్వం గొప్ప కానుకగా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడం హర్షణీయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంత్రి నారా లోకేష్ విడుదల చేసిన 10,060 పోస్టులతో కూడిన జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ యువతకు కొత్త ఆశలను నింపిందన్నారు. ఇది నిరుద్యోగులకు నిజమైన ఉగాది పండుగగా మారిందని పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని మంత్రి లోకేష్ కచ్చితంగా అమలు చేస్తుండటం అభినందనీయమని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఒకవైపు పరిశ్రమలను రాష్ట్రానికి ఆకర్షిస్తూ, మరోవైపు యువతకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల్లో సుమారు 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను మోసం చేశారని, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. కమిషన్ల కోసం పరిశ్రమలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టడం వల్ల యువత భవిష్యత్తు దెబ్బతిన్నదన్నారు. ప్రస్తుతం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో విద్య, పోలీస్ తదితర కీలక శాఖలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని, మెగా డీఎస్సీ ద్వారా వేలాది ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గ్రూప్-1, గ్రూప్-2, హోం, విద్యా శాఖల్లో షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేసి, నిర్దేశిత సమయంలోనే నియామకాలు పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇప్పటినుంచే ప్రిపరేషన్ ప్రారంభించాలని, తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. యువత ఆకాంక్షలను నెరవేర్చడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# కలకత్తా నుండి నంద్యాల మీదుగా బెంగళూరుకు సరికొత్త వీక్లీ ఎక్స్ ప్రెస్ రైలు

**నంద్యాల ప్రతినిధి. మార్చి 20 . (నంది పత్రిక ):**18063 నెంబర్ గల ఎక్స్ ప్రెస్ రైలు కలకత్తా లోని శాంత్రాగచి స్టేషన్ నుండి ఏప్రిల్ 2వ తారీఖున గురువారం మధ్యాహ్నం 12.50 కి బయలుదేరి, నంద్యాలకు ఏప్రిల్ 3 శుక్రవారం నాడు మధ్యాహ్నం 3 గంటలకు చేరుకుని,రాత్రి 12 గంటల 20 నిమిషాలకు బెంగళూరు లోని యలహంక స్టేషన్ కు చేరుకుంటుందని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ ప్యాసింజర్ ట్రాన్స్ పోర్ట్ మేనేజర్ సందీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. 18064 నెంబరు కల ఎక్స్ ప్రెస్ రైలు ఎలహంక స్టేషన్ నుండి శనివారం నాడు తెల్లవారుజామున గం.04.50 నిమిషాలకు బయలుదేరి అదే రోజు మధ్యాహ్నం ఒంటిగంటకు నంద్యాలకు చేరుకుని తిరిగి ఆదివారం సాయంత్రం 5 గంటలకు కలకత్తా చేరుకుంటుంది. ఈ రైలు కలకత్తా నుండి బయలుదేరి ఖరగ్ పూర్, భువనేశ్వర్, శ్రీకాకుళం రోడ్, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, మార్కాపురం, నంద్యాల, డోను, గుత్తి, అనంతపురం, ధర్మవరం స్టేషన్ల మీదుగా వారానికి ఒక రోజు తిరుగుతుంది. ఈ రైలు లో 3-ఏసీ కోచ్ లు 18 ఉంటాయి. ఇరువైపులా గార్డ్ కంపార్ట్మెంట్ లతో కలిపి మొత్తం 20 కోచులు ఉంటాయి. సాధారణ స్లీపర్, జనరల్ కోచులు ఉండవు.

# జిల్లాలో గుర్తించిన మూడు ప్రాంతాల్లో టూరిజం ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆసక్తిగల ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 20 నంది పత్రిక** జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధిని వేగవంతం చేయడానికి సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ క్రమంలో భాగంగా జిల్లాలోని మూడు ముఖ్య ప్రాంతాల్లో టూరిజం హోటళ్లు మరియు ఇతర సేవా రంగ ప్రాజెక్టుల స్థాపనకు అనువైన భూములను గుర్తించినట్లు వెల్లడించారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించి, సంబంధిత భూములను పర్యాటక శాఖకు కేటాయించేందుకు అనుమతి పొందినట్లు తెలిపారు. జిల్లాలో తణుకు పట్టణంలో 0.77 ఎకరాలు, తాడేపల్లిగూడెం పట్టణంలో 0.85 ఎకరాలు, ఉండి మండలంలో 0.81 ఎకరాల భూమిని టూరిజం అభివృద్ధికి వినియోగించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ పర్యాటక ప్రాజెక్టుల కోసం భూ కేటాయింపు మార్గదర్శకాలను విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం మరియు ప్రభుత్వ భూముల సమర్థ వినియోగం లక్ష్యంగా 'ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024-2029' మరియు 'ఆంధ్రప్రదేశ్ పర్యాటక భూ కేటాయింపు విధానం 2024-2029'లను ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. ఈ విధానాల ప్రకారం భారీ, మెగా మరియు అల్ట్రా మెగా టూరిజం ప్రాజెక్టులకు భూములు దీర్ఘకాలిక లీజు పద్ధతిలో కేటాయించబడతాయని తెలిపారు. పెట్టుబడిదారులకు పూర్తి సమాచారం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో ఉన్న భూముల వివరాలను టూరిజం అథారిటీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. మొత్తం 150 స్థలాల వివరాలు అందుబాటులో ఉండగా, వాటిలో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన మూడు స్థలాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న భూములతో పాటు భవిష్యత్తులో అందుబాటులోకి రానున్న స్థలాలను కూడా ఈ జాబితాలో చేర్చుతూ, వివరాలను నిరంతరం నవీకరిస్తున్నట్లు తెలిపారు. పెట్టుబడిదారులకు సౌలభ్యం కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. భూమి స్కెచ్‌లు, స్థల పరిశీలన, ప్రాజెక్టు నివేదిక (డి పి ఆర్) తయారీలో మార్గదర్శకత్వం అందించబడుతుందని తెలిపారు. ఈ సేవల కోసం ప్రతి స్థలానికి రూ.25,000 రుసుము నిర్ణయించబడిందని తెలిపారు. ఈ మొత్తాన్ని విజయవాడలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో "జప్త్రఅవట జు×వఎబ్అజవ వాటటఅఎవతీ, ‘‘ూాూ’’ పేరిట ఉన్న ఖాతాకు ===ూ ద్వారా జమ చేసి, చెల్లింపు రసీదును కార్యాలయ పని వేళల్లో సంబంధిత అధికారుల నుండి స్వీకరించాలని సూచించారు. ఆసక్తిగల పెట్టుబడిదారులు అవసరమైన వివరాలు, డీపీఆర్‌తో పాటు తమ దరఖాస్తులను ఎవశీ-ఖజ్ఞుఝుజా.స్త్రశీజ.అఅ కు ఈమెయిల్ ద్వారా సమర్పించవచ్చని తెలిపారు. భూ వివరాలు వెబ్‌సైట్‌లో ప్రచురించడం జరిగిందని, ఆ తేదీ నుండి 30 రోజుల అనంతరం మాత్రమే దరఖాస్తులను పరిశీలించబడతాయని స్పష్టం చేశారు. భూమి మొత్తం లేదా కొంత భాగానికి కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. మరిన్ని వివరాల కోసం జిల్లా టూరిజం అధికారిని లేక అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు



# సమస్త జీవరాశులను కాపాడుకుందాం

### మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి

**మహానంది మార్చి 20 (నంది పత్రిక):-**ప్రకృతిలో ఉన్న ప్రతి మొక్కలు,జంతువులను రక్షించే బాధ్యత ప్రతి విద్యార్థి చేసుకోవాలని నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఏపీ నేషనల్ గ్రీన్ కోర్ డైరెక్టర్ స్రవంతి మరియు జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ క్యాంప్ ఆవశ్యకతను వివరించుటకు ఏకో క్లబ్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి జీవవైవిధ్య ప్రకృతి యాత్ర విద్యార్థులతో కలిసి చేపట్టారు. దగ్గర్లో ఉన్న నల్లమల అడవి సందర్శించివిద్యార్థులకు నేచర్ క్యాంపు ప్రాముఖ్యతను తెలియజేశారు. ప్రతి విద్యార్థి కూడా పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. మరియు జీవ వైవిధ్యమును సంరక్షించడానికి నేచర్ క్యాంపు విద్యార్థులకు అవగాహన కలిగిస్తాయన్నారు. ప్రతి విద్యార్థి కూడా పకృతి పరిశీలనకు ఒక రోజన్నా కేటాయించాలని అదేవిధంగా ప్రకృతిలో ఉన్న ప్రతి మొక్కలను ప్రతి జంతువులను రక్షించే బాధ్యత ప్రతి విద్యార్థి తీసుకోవాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించకపోతే మన శీతోష్ణితిలో అనేక రకాల మార్పులు రావడం దానివల్ల మన భూగోళము అనేక రకాల నష్టపోతుందన్నారు. అందువలన ప్రతి విద్యార్థి కూడా మొక్కలను విరీ విరీగా నాటి సంరక్షించాలన్నారు. సమస్త జీవరాశిని కాపాడుకుందాం లేకుంటే మానవాళికి ముప్పు తప్పదన్నారు. మానవాళికి ప్రతి జీవితం సంబంధం కలిగి ఉంది కాబట్టి మనము దాన్ని మనమే కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల గ్రీన్ కోర్ ఉపాధ్యాయులు దుర్గాభవాని, పిడి నాగరాజు,క్లస్టర్ కో ఆర్డినేటర్ తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# బి.నాగిరెడ్డిపల్లెలో ఉత్సాహంగా ఉగాది క్రీడా పోటీలు

**రుద్రవరం ప్రతినిధి మార్చి 20 (నంది పత్రిక):** మండల పరిధిలోని బి.నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలు గ్రామస్తులను అలరించాయి. ఈ సందర్భంగా శుక్రవారం క్రీడా నిర్వాహకులు బండి వెంకటకృష్ణ, నరేష్ బైరెడ్డిలు మాట్లాడుతూ.. పండుగ వేడుకల్లో భాగంగా నిర్వహించిన 'బైక్ స్లో రేస్' (మోటార్ సైకిల్ నెమ్మదిగా నడిపే పందెం)లో సుమారు 30 మంది యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచిన మజ్జిగ సురేష్ ప్రథమ విజేతగా నిలవగా, చరణ్ ద్వితీయ విజేతగా నిలిచారు. విజేతలకు వరుసగా వెయ్యి రూపాయలు మరియు 500 రూపాయల నగదు బహుమతులను అందజేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.



# కన్నడ భక్తులతో పోటెత్తిన మహానంది పుణ్యక్షేత్రం







## వైభవంగా స్వామివార్ల గ్రామోత్సవం
## ఆకలి తీర్చిన అన్నదాన కార్యక్రమాలు
## భక్తుల సేవలో ఉచిత వైద్య శిబిరాలు

**మహానంది మార్చి 20 (నంది పత్రిక):-** ఉగాది పండుగ పురస్కరించుకొని మహానంది పుణ్యక్షేత్రం కన్నడ భక్తులతో పోటెత్తింది. వేలాదిమందిగా శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారి దర్శనార్థం కన్నడ భక్తులు మహానందికి తరలివచ్చారు. ఉగాది పండుగ పురస్కరించుకొని మరుసటి రోజు కన్నడ భక్తుల కోసం స్వామివార్లకు గ్రామోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా స్వామి స్వామివార్ల గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ వేదపండితులు, అర్చకులు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి, విశేష పూజలు నిర్వహించి, పల్లకిపై ఆశీనులు గావించారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవాన్ని వేలాదిమంది కన్నడ భక్తుల ఓంకార నామస్మరణల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**నిరంతరాయంగా స్వామి అమ్మవార్ల దర్శనం ...** ఉగాది పండుగ పురస్కరించుకొని వేలాదిమందిగా తరలివచ్చిన కన్నడ భక్తుల కోసం నిరంతరాయంగా శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారి దర్శనం ఆలయ అధికారులు కల్పించారు. గురువారం తెల్లవారుజాము నుంచి శుక్రవారం రాత్రి వరకు నిర్విరామంగా స్వామి అమ్మవార్ల దర్శనం కొనసాగింది. వేలాదిమంది కన్నడ, మహారాష్ట్ర, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఈవో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఈఓ మధు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

**ఆకలి తీర్చిన అన్నదాన కార్యక్రమాలు...** మహానంది పుణ్యక్షేత్రంకు వేలాదిమందిగా తరలివచ్చిన కన్నడ భక్తుల కోసం దాతలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గరుడ నంది ఆలయం, మహానంది ఫారం సమీపంలోని మారమ్మ ఆలయం వద్ద దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఆకలి తీర్చి భక్తుల సేవల తరించారు. పలుచోట్ల దాతలు భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో భక్తుల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.





# నెల్లూరు సిటీ వైసీపీ ఇన్చార్జ్ కి ఉగాది శుభాకాంక్షలు..

## 3వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి



**నెల్లూరు మార్చి 20నంది పత్రిక :** నెల్లూరు సిటీ వైసిపి ఇన్చార్జి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని 3వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి చిరు సన్మానం చేసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అభిషేక్ రెడ్డి, శ్రీనివాసులు, చంద్ర, రామచంద్రారెడ్డి హరిబాబు, వెంకటేశ్వర్లు, శ్రీను మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యా రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మొండి చెయ్యి.

## బడ్జెట్ ను తీవ్రంగా వ్యతిరేకించిన డిఎస్ఎ రాష్ట్ర కన్వినర్ కామగోని శ్రావణ్.



**కేసముద్రం, మార్చి 20(నంది పత్రిక):** తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం నామమాత్రపు కేటాయింపులే కేటాంచడాన్ని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు డిఎస్ఏ రాష్ట్ర కన్వినర్ కామగోని శ్రావణ్ అన్నారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ డొంక తిరుగుడు హామీలతో అమలులోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక నామమాత్రపు నిధులు రూ.26 వేల 674కోట్లు, బడ్జెట్ లో కేవలం 8.22 శాతం నిధులను మాత్రమే కేటాయిస్తూ చేతులు దులుపుకుందని విమర్శించారు. గత పాలకుల వలే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థను నీరుగార్చే ప్రయత్నమే చేస్తుందని, ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు ఎనిమిది వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకార వేతనాల బకాయిలు ప్రభుత్వాలు విడుదల చెయ్యకుండా విద్యార్థులపై చదువులకు ఆటంకం కలిగిస్తూ ప్రస్తుత బడ్జెట్లో విద్యారంగానికి నామమాత్రపు కేటాయింపులే కేటాయించడం అంటే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రభుత్వ విద్యా వ్యవస్థపై కపట ప్రేమను చూపిస్తుందనీ, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం కోసం, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు పునాధుల కోసం బడ్జెట్ ను సవరించి వెంటనే విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యారంగ పటిష్టత కోసం భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

# జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు.




**కేసముద్రం, మార్చి 20(నంది పత్రిక):** జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి జాటోత్ లచ్చ నాయక్ ఇటీవల మృతిచెందగా శుక్రవారం కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు గూడూరు మండలం మచ్చర్ల గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి లచ్చనాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో ధన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, భూమాటి పురుషోత్తం రావు, తదితరులు ఉన్నారు.

# ఆర్ఎంపి వైద్యులు ఉప్పుల ఏకాంతంకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ.



**కేసముద్రం, మార్చి 20(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుకి చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ ఉప్పుల ఏకాంతం మేనత్త బండి భద్రమ్మ ఇటీవలే మృతి చెందగా శుక్రవారం వారి నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, ధన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, చిలువేరు సమ్మయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు, భూమాటి పురుషోత్తం రావు, అల్లం గణేష్ యాదవ్, బానోత్ బధ్య, బానోత్ కిషన్, పాల ముఖేష్, హరికృష్ణ, గార్ల సాయి, గుగులోత్ రాజా శేఖర్, తదితరులు పరామర్శించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న

**కేసముద్రం, మార్చి 20(నంది పత్రిక):** కేసముద్రం మండల పరిధిలోని చందు తండా గ్రామానికి చెందిన గుగులోత్ భద్రి-లింగ్య(లేట్)ల కుమార్తె గాయత్రి వివాహం శుక్రవారం రాజేష్ తో జరుగగా వివాహ వేడుకల్లో కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాదావత్ సుమన్, భూక్య సురేష్, బానోత్ వెంకన్న, రంగా, సేవల్, కుమార్, సంతోష్, రాజేందర్, అజిత్, దుర్గ ప్రసాద్, తరుణ్, అఖిల్ పాల్గొన్నారు.



# యువతకు ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ ను విడుదల

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ...



**కర్నూలు నంది పత్రిక....** యువతకు ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వ జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం కి మరియు ఐటీ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు కి హృదయ పూర్వక ధన్యవాదాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ... ప్రరాభవ నామ సంవత్సరం కానుకగా యువతకు భారీగా ఉద్యోగ కల్పనకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్ అందించేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించిన కూటమి ప్రభుత్వం యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. ఇప్పటికే 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగింది.. వీటితో పాటు రూ.23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం జరిగింది. జాబ్ క్యాలెండర్లో ప్రధానంగా విద్య, పోలీస్ శాఖలకు పెద్దపీట వేయడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేసింది. నేడు మరోసారి డీఎస్సిని, జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3,000 ఖాళీలను కేటాయించింది. ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1,500 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తుంది. పరిపాలనా విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1,000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఇప్పటివరకు జరిగిన ఉద్యోగాల కల్పన:-

1. ప్రభుత్వ ఉద్యోగాలు 30,607 - డీఎస్సీ, కానిస్టేబుళ్ల నియామకాలు పూర్తి
2. ఎంఎస్ఎంఈల నుంచి ఉపాధి 2,48,906
3. జాబ్ ఫెయిర్, స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 1,46,627
4. పరిశ్రమల రంగం - 95,174
5. ఫుడ్ ప్రాసెసింగ్ - 64,035
6. ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ 13,866
7. పర్యాటక రంగం - 5,028

ఈ విధంగా కేవలం 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగింది.

**యువత భవిష్యత్ ను నాశనం చేసిన జగన్** ఎన్నికలకు ముందు 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశాడు.

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు తీసుకరాకపోగా కమీషన్ల కోసం ఉన్న కంపెనీలను తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్ ను నాశనం చేసింది.

**జగన్ పాలనలో యువత ఉద్యోగాలు, ఉపాధి లేక వేలాదిమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.** వైసీపీ హయాంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్లలో 24 శాతం నిరుద్యోగంలో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలిచింది. జగన్ పాలనలో విడుదల చేసిన ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఉపాధి లేక 4,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. చంద్రబాబు నాయుడు విద్యార్థి, యువతకు అన్ని విధాల అండగా నిలిస్తే.. జగన్ రెడ్డి మాత్రం తన అవినీతి, అరాచక పాలనతో విద్యార్థి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసి యువత భవిష్యత్ ని ప్రశ్నార్థకం చేశారు. అభివృద్ధితో పాటు సీఎం చంద్రబాబు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ పథకాలను విజయవంతం చేశారు ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్నారు ఈ ఉగాది పండుగ సందర్భంగా దివ్యాంగులకు సీఎం చంద్రబాబు ఉగాది కానుక అందజేశారు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం దివ్యాంగులకు ఆర్థికంగా ఎంతో మేలు కలగజేస్తుంది ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా దివ్యాంగులకు ఇచ్చే 4 వేల పెన్షన్ ను 6 వేలకు పెంచారు ఇప్పటివరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండేది ఇకపై 21 వర్గాల దివ్యాంగులకు ఈ సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం విస్తరించడమే కాకుండా దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టికెట్ రాయితీని ఈ పథకం ద్వారా కల్పిస్తున్నారు ఇందుకోసం ప్రత్యేకంగా పాసులు జారీ చేస్తారు పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం జీరో ఫైర్ టికెట్ నాన్ స్టాప్, ఇంటర్ - స్టేట్, అల్ట్రా డీలక్స్, సప్తగిరి ఎక్స్ ప్రెస్, బస్సుల్లో 50% రాయితీ కొనసాగుతుంది ఈ పథకం అమలు కోసం ఏడాదికి 207 కోట్లను ఆర్టీసీకి కూటమి ప్రభుత్వం చెల్లించనుంది ఇప్పటికే స్త్రీ శక్తి పథకం ద్వారా 52 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. మౌజమ్ లకు, ఇమామ్ లకు 45 కోట్ల గౌరవ వేతనాలు మంజూరు చేశారు. దివ్యాంగులకు పెద్దన్నలా చంద్రన్న అండగా నిలిచారు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇదే నిజమైన ఉగాది అన్ని వర్గాల ఇళ్లలోనూ ఆనందం నెలకొంది సీఎం చంద్రబాబు పాలనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భారత సైన్యంలో నియామకానికి ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం.

భారత సైన్యంలో వివిధ కేటగిరీల్లో నియామకానికి సంబంధించి అభ్యర్థులు తమ దరఖాస్తులను సమర్పించడానికి ఆన్‌లైన్ నమోదు, దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. అగ్నివీర్ కేటగిరీల్లో అవివాహిత యువత కోసం నియామక నోటిఫికేషన్ 13 ఫిబ్రవరి 2026న వెబ్‌సైట్‌లో విడుదలైంది. సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ పరిధిలోని తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నివాసితుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. ఆ జిల్లాలు ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాల, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, మహబూబాబాద్, మంచిర్యాల, మెడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నాగర్‌కర్నూల్, నల్గొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్ధిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి.

నియామకం క్రింది కేటగిరీలలో జరుగుతుంది: అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (10వ తరగతి), అగ్నివీర్ ట్రేడ్స్‌మన్ (8వ తరగతి). అభ్యర్థులు తమ అర్హతల ఆధారంగా ఏ రెండు కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చు. అగ్నివీర్ కేటగిరీలకు గరిష్ట వయోపరిమితి 21 సంవత్సరాల నుండి 22 సంవత్సరాలకు పెంచబడింది. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష (జజుజు) 13 భాషల్లో (తెలుగు సహా) నిర్వహించబడుతుంది. ××, డిప్లొమా, చీజజ అర్హతలు కలిగిన అభ్యర్థులకు అదనపు మార్కులు ఉంటాయి. దరఖాస్తులు కేవలం ఎఝఝ.యశీఱఅఱఅఅఱఝుఝుతీఎ.అఱఎ.అఱ వెబ్‌సైట్ ద్వారా మాత్రమే సమర్పించాలి. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 01 ఏప్రిల్ 2026. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ పరీక్ష (జజుజు) తాత్కాలికంగా 01 జూన్ 2026 నుండి 15 జూన్ 2026 వరకు నిర్వహించబడుతుంది.

# పంట పొలాల్లో వెలసిన సుంకులమ్మకు భక్తులు ప్రత్యేక పూజలు







## అమ్మవారి దర్శనానికి రహదారి కష్టాలు

**రుద్రవరం ప్రతినిధి మార్చి 20 (నంది పత్రిక):** రుద్రవరం గ్రామ పొలిమేరలో పంట పొలాల్లో గల సుంకులమ్మ గుడికి ఉగాది పండుగ మరుసటి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో రుద్రవరం మండల పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రుద్రవరం, కొత్తపల్లె, కొత్తూరు గ్రామ ప్రజలు బోనాలతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి వారి వారి మొక్కులు చెల్లించుకుంటారు. పూర్వకాలం నుండి ఉగాది మరుసటి రోజు పూజలు నిర్వహించడం ఆనవాయితీగా ఉంది. అయితే ఆలయానికి రహదారి లేక భక్తులు అవస్థలు పడుతూ అక్కడికి చేరుకోవలసి వస్తుంది. పూర్వం ఎద్దుల బండ్లలో దేవస్థానం వద్దకు చేరుకునేవారు కానీ ఇప్పుడు నడక దారికూడా లేక పొలాలలో నడుస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడికి ఎద్దుల బండ్ల మీదనే చాలా మంది వెళ్ళటం విశేషం. మరికొంత మంది ట్రాక్టర్లు మరియు మోటారు సైకిల్ లలో ఇక్కడికి చేరుకుంటారు. రహదారి సౌకర్యం కల్పించాలని భక్తులు కోరుతున్నారు. రహదారి సౌకర్యం కల్పించడం ద్వారా భక్తులకు ఇబ్బందులు తగ్గుతాయని వారు అభిప్రాయపడుతున్నారు.



# నిర్దేశించిన లక్ష్యం కు రెట్టింపు లక్ష్యం చేరుకోవాలి



## 2026-27 ఆర్థిక సంవత్సరానికి జి.డి.డి.పి లక్ష్యాల సాధనకు సమగ్ర కార్యాచరణ జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

**కర్నూలు, నంది పత్రిక....**జిల్లాలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జి.డి.డి.పి (గ్రాస్ డిస్ట్రిక్ట్ డోమెస్టిక్ ప్రోడక్ట్ ) లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని, వాటి రెట్టింపు లక్ష్యసాధన కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జి.డి.డి.పి, కీలక పనితీరు సూచికలు ( కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ) తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యమే కాకుండా ఆ లక్ష్యానికి రెట్టింపుగా లక్ష్యం నిర్దేశించుకుని సాధించాలని , రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఇచ్చిన మార్గదర్శకాల మేరకు జిల్లాలో ప్రతి మండము మరియు నియోజకవర్గానికి ప్రత్యేక అధికారులను నియమించి, వారు క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగారు పర్యటించాలని తెలిపారు. వీరు తమ పరిధిలోని గ్రామాలు, మండలాల్లో పర్యటించి, ప్రభుత్వ పథకాల అమలు స్థితిని ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. ప్రతి పర్యటన అనంతరం పూర్తి స్థాయి నివేదికను సమర్పించడం తప్పనిసరి అని పేర్కొంటూ, ఆ నివేదికల ఆధారంగా సమస్యలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా, ప్రభుత్వ వసతి గృహాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి ప్రజా సేవా సంస్థలను అధికారులు స్వయంగా తనిఖీ చేసి, వాటి పనితీరు, సదుపాయాలపై సమగ్రంగా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో తలసరి ఆదాయం పెంపు దిశగా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాలలో ఉత్పాదకత పెంపు ద్వారా జి.డి.డి.పి వృద్ధిని సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజల్లో సానుకూల అభిప్రాయం కలిగేలా విద్యా రంగంలో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎంపీడీవోలు పర్యవేక్షిస్తున్న పాఠశాలల్లో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలపై సమగ్ర నివేదికలను జిల్లా విద్యాధికారి సమీక్షించి, లోపాలు ఉన్న చోట వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, పాఠశాలల మౌలిక వసతులకు సంబంధించిన పెండింగ్ పనులను వేసవి సెలవుల సమయంలో పూర్తిచేయడానికి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని అభివృద్ధి సూచికల్లో పురోగతి సాధించేందుకు అధికారులు సమర్థవంతంగా, కట్టుదిట్టంగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

**ప్రతి ఇంటికి మౌలిక సదుపాయాల పరిశీలన సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించాలి** జిల్లాలోని మండల స్పెషల్ అధికారులు మరియు నియోజకవర్గ స్పెషల్ అధికారులు ప్రతి ఇంటికి సంబంధించిన మౌలిక సదుపాయాలను సమగ్రంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. హౌస్ సైట్, గృహం, శానిటేషన్, తాగునీరు, గ్యాస్, సోలార్, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ (ఇంటర్నెట్), అలాగే కమ్యూనిటీ మౌలిక వసతులు అయిన రహదారులు, డ్రైనేజ్ వంటి అంశాలపై ఇంటివారీగా పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. ఏ సదుపాయాలు ఎన్ని ఇళ్లకు ఉన్నాయో, ఎన్ని ఇళ్లకు లేవో ఖచ్చితమైన డేటా సిద్ధం చేసి, లేని వాటి కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో అమలవుతున్న పి-4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు మార్గదర్శకులను అనుసంధానం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారా దయనీయ పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లి పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతి మండల, నియోజకవర్గ స్పెషల్ అధికారి తమ పరిధిలోని విజన్ యాక్షన్ ప్లాన్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి అంశంలో పురోగతి సాధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు స్కిల్ డెవలప్మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. జర్మనీ భాషను ఎక్కువమందికి నేర్పించి వారికి ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవాలని, పరిశ్రమల ను పర్యటించి అక్కడ వారికి అవసరమైన నైపుణ్యం గల వారిని తయారు చేసుకొనడానికి మన దగ్గర స్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాలపై అవగాహన కల్పించడంతో పాటు, ఐటీఐ, డిప్లొమా, ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులను పరిశ్రమలతో అనుసంధానం చేయాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి రాష్ట్రంలో పనులు చేయటానికి వస్తూ ఉన్నారు ఆ నైపుణ్యాన్ని మన రాష్ట్రంలోనే అభివృద్ధి చేసుకునే చర్యలు తీసుకోవాలని , యువత అభివృద్ధి చెందడానికి బ్యాంకులు కల్పిస్తున్న రుణ సౌకర్యాలు మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు ఆదేశించారు. వేసవి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని చెరువుల్లో పూడిక తొలగింపు, మైక్రో ఇరిగేషన్ ట్యాంకుల మరమ్మతులను, పంట కాలవలు పూడిక తొలగింపు మొదలగు పనులు వారం రోజుల్లో గుర్తించి వర్షాకాలానికి ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించడంతో పాటు, ఎల్నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే పరిస్థితుల్లో అనుకూల పంటలు, బహుళ పంటల సాగుపై అవగాహన పెంచాలని సూచించారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్ లో 100 ఎకరాల స్థలం ఏర్పాటు, ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌లో ఏవియేషన్ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అవసరమైన 38 ఎకరాల భూమి సమీకరణ మరియు హెలిపోర్టు కు స్థలం ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో ఫిష్, చికెన్, మటన్ వంటి నాన్-వెజ్ వ్యర్థాల నిర్వహణపై ఏప్రిల్ మొదటి నాటికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని తెలిపారు. అలాగే పార్కుల అభివృద్ధి, చెత్త నిర్వహణ, ప్లాంటేషన్, తాగునీరు, శానిటేషన్, స్ట్రీట్ లైట్స్, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థల శుభ్రత, పాత భవనాల వ్యర్థాలు కొత్త భవనాల వ్యర్థాలు తీసివేయు చర్యలు, పన్ను వసూలు మరియు అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని ఆదేశించారు. మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పెండింగ్ బిల్లులను త్వరితగతిన క్లియర్ చేసి, మున్సిపాలిటీల పనితీరును మెరుగుపరచి ప్రభుత్వ అవార్డులు సాధించేలా కృషి చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పీఎం కూసుమ్, పీఎం సూర్య ఘర్ ఇన్స్టలేషన్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొన్ని ప్రభుత్వ శాఖలలో చేరుకోలేని లక్ష్యాలను, ఈ ప్రాంతంకు సంబంధం లేని లక్ష్యాలను ఇవ్వడం జరిగిందని వాటిని తగ్గించుకోవడానికి ఫైల్ రూపంలో అందజేసినట్లయితే పై అధికారులకు పంపి తగ్గించే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియజేశారు. జిల్లాలో అధికారులకు తమ లక్ష్యాలను చేరుకునే దిశలో ఉన్న సమస్యలను వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకుని రావలసిందిగా ఆదేశించారు. ఆసుపత్రుల్లో బయోమెడికల్ వ్యర్థాల సేకరణ మరియు విభజన 24 గంటలలో సక్రమంగా జరిగేలా ఏజెన్సీలు 100% పని చేయాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజల్లో అవగాహన కల్పించి, వాట్సప్ గవర్ననెన్స్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ సమావేశానికి సీఈవో జిల్లా పరిషత్ నాసర రెడ్డి , సిపిఓ భారతి, ఐ సి డి ఎస్ పిడి విజయ, డిసిహెచ్ఎస్ జఫ్రూళ్ళ, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, డిఇఓ సుధాకర్, డి టి వో రామచంద్ర రావు, ఎస్ఈ ఆర్ డబ్ల్యూ ఎస్ మనోహర్ ,అనిమల్ హస్బండ్రీ జెడి హేమంత్ కుమార్, టూరిజం అధికారి లక్ష్మీనారాయణ, డి ఎం సి విల్ సప్లై వెంకట రాముడు, డిటిసి శాంతకుమారి, జె డి అగ్రికల్చర్ వరలక్ష్మి, డిపిఓ భాస్కర్, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ , ట్రాన్సకో ఎస్ఈ ప్రదీప్ కుమార్,అడిషనల్ మున్సిపల్ కమీషనర్ కృష్ణ మొదలగు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## మనుషుల మధ్య సోదరభావాన్ని పెంపొందించే పవిత్ర పండుగ రంజాన్:చిర్ర యాకాంతం గౌడ్



**కేసముద్రం, మార్చి 20(నంది పత్రిక):**మనుషుల మధ్య సోదరభావాన్ని పెంపొందించే పవిత్ర పండుగ రంజాన్ అని శ్రీవివేకవర్ధిని హైస్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్లో రంజాన్ ముందస్తు వేడుకలను ప్రిన్సిపల్ చిర్ర నరేష్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ రంజాన్ పర్వదినం యొక్క ఆధ్యాత్మికత, ఉపవాస దీక్ష ప్రాముఖ్యత, సహనం, ధాతృత్వం వంటి విలువలను వివరించారు. పాఠశాలలో పనిచేస్తున్న ముస్లిం సిబ్బందిని ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. వారి సేవలను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రంజాన్ పర్వదిన సందేశాలను ఆసక్తిగా వినిపించారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో సామాజిక, సాంస్కృతిక విలువలను పెంపొందించే విధంగా జరిగాయని నిర్వాహకులు తెలిపారు.

## తిరుపతి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**తిరుపతిబ్యూరో చీఫ్ మార్చి 20 నంది పత్రిక** రెండు రోజుల పర్యటన నిమిత్తం అగ్రికల్చర్ యూనివర్సిటీ క్రీడామైదానం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా స్వాగతం పలికిన నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య. అధికారులు

## సహనం, ప్రేమ, దయ, సోదరభావం, పరోపకారం, సంతోషం ల కలయికే రంజాన్

### -శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**అమరావతి, మార్చి 20. నంది పత్రిక:**సహనం, ప్రేమ, దయ, సోదరభావం, పరోపకారం, సంతోషం ల కలయికే రంజాన్ అని ఈ సుగుణాలన్నీ ప్రజలకు భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ ప్రజలకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. నెలరోజుల ఉపవాస దీక్షల అనంతరం, నెలవంక అగుపించడంతో శనివారం దేశవ్యాప్తంగా రంజాన్ నిర్వహించుకుంటున్న సందర్భంగా ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ మంత్రి ఫరూక్ అమరావతిలో శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముస్లింల పవిత్ర గ్రంథం అయిన 'ఖురాన్' ఆవిర్భవించిన నెల రంజాన్ అని,ఈ నెలలో ఉపవాసాలకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. నెలవంక కనిపించడంతో ప్రారంభమయ్యే రంజాన్ మాసం మళ్లీ నెలవంక వచ్చిన తర్వాతే ముగుస్తుందన్నారు. అల్లా ప్రజలందరి జీవితంలో ఆనందం నింపాలని, ఆరోగ్యం, ఐశ్వర్యం ప్రసాదించాలని కోరుకుంటూ, జీవితంలో ఎదురయ్యే ప్రతి కష్టాన్నీ అధిగమించే శక్తిని అల్లా ప్రసాదించాలని, సమానత్వాన్ని, సోదరభావాన్ని పెంపొందించి మానవత్వాన్ని మూర్తిభవింపచేయాలని ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలను మంత్రి ఫరూక్ తెలియజేశారు.

## కేఎంసి ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి బాధ్యతల స్వీకరణ..!



**కడప బ్యూరో చీఫ్, మార్చి 20 : నంది పత్రిక** కడప నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి శుక్రవారం సాయంత్రం బాధ్యతలను స్వీకరించారు. అన్ని మున్సిపాలిటీల పాలక మండలి గడువు ముగియడంతో ఆయా మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. ఆ మేరకు కడప నగర పాలక సంస్థలోని ఛాంబర్ లో ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం డా. శ్రీధర్ చెరుకూరికి.. నగర పాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్రం, పలువురు మున్సిపల్ ఆధికారులు పూల మొక్కల కుండీలను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహణలో ఉన్న వివిధ పనుల గురించి నగర కమీషనర్.. కెఎంసి ప్రత్యేకాధికారి డా. శ్రీధర్ చెరుకూరి కి వివరించారు.

## అహోబిలంలో టేబుల్ టెన్నిస్ క్రీడాకారిని నైనా జైస్వాల్ పూజలు

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 20 నంది పత్రిక** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిని బాల మేధావి నైనా జైస్వాల్ శుక్రవారం సందడి చేశారు దిగువ ఎగువ అహోబిలం క్షేత్రాలను సందర్శించి ఆమె శ్రీ స్వామివారి ముంజలు సేవలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు ఈ సందర్భంగా వేద పండితులు ఆమెకు ఘన స్వాగతం పలికారు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అష్టోత్తర పూజలు మహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు.



# నందవరం లో వైభవంగ కొనసాగుతున్న ఉగాది జ్యోతి ఉత్సవాలు



**బనగానపల్లె మార్చి 19నందిపత్రిక** శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందవరం లో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది జ్యోతి మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయి కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో మొదటి రోజు గురువారం ఉదయం అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతః కాల పూజలు జరిపి అటు తర్వాత గణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభం చేసి పుణ్యాఃవాచన, దీక్షా ధారణ పంచగవ్య ప్రాశన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం మృత్య సంగ్రహణ ,అంకురార్పణ,పంచాంగ శ్రవణం, పన్నెరపు బండ్లు త్రిప్పుట,ప్రాకార రథోత్సవం అంగ రంగ వైభవంగా జరిగాయి.రెండవ రోజు శుక్రవారం అమ్మవారికి విశేష పూజల అనంతరం కార్యక్రమాలు కొనసాగాయి. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికారి ఎన్. శ్రీనివాస రెడ్డి ,ఆలయ ఛైర్మన్ పివి. నాగార్జున రెడ్డి , డెవలప్మెంట్ కమిటీ ఛైర్మన్ పివి కుమార్ రెడ్డిల ఆధ్వర్యం లో ఆలయ అర్చకుల సమక్షం లో నిర్వహించడం జరిగింది.

# రక్తసంబంధీకుల నుండి చట్టపరమైన దత్తత ఇచ్చిన కలెక్టర్.



శుక్రవారం రోజున పిల్లలు లేని దంపతులకు రక్త సంబందీకుల నుండి చట్టపరమైన దత్తతను జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా చేతుల మీదుగా ఇచ్చారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ-మిషన్ వాత్సల్య అధ్వర్యంలో కరీంనగర్ కు చెందిన పిల్లలు లేని దంపతులకు వారి రక్త సంబందీకుల నుండి 1 సంవత్సరం పాపను చట్ట పరమైనదత్తత ఉత్తర్వులతో దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. దత్తత, రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు జిల్లా పరిషత్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి యం.సరస్వతి జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డిసిపిఓ) దుర్ధాన పర్వీన్, ఎల్.పి.ఓ రాజు, యం.రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి ప్రత్యేక దృష్టి

## నగరపాలక ప్రత్యేక అధికారిణి, జిల్లా కలెక్టర్ ఏ.సిరి



**కర్నూలు నంది పత్రిక...** కర్నూలు నగరాభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తానని జిల్లా కలెక్టర్ ఏ.సిరి తెలిపారు. శుక్రవారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక సంస్థ కార్యాలయంలోని ఆమె తన ఛాంబర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ పి.విశ్వనాథ్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. నగర పరిపాలనలో సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం తన కార్యాలయంలో కర్నూలు నగరపాలక సంస్థ పూర్తి మ్యాప్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. పన్ను వసూళ్ల పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎల్ఆర్‌యస్, బిపియస్ పథకాల అమలు స్థితిపై ఆరా తీశారు. అభివృద్ధి పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని, వేసవిలో తాగునీటి సరఫరాపై పలు సూచనలు చేశారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, మేనేజర్ యన్.చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25వ తేదీ నూజివీడులో జాబ్ మేళాను యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలి.

## 11 కంపెనీలు ద్వారా 925 వివిధ రకాలు ఉద్యోగాలు అవకాశాలు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి బ్రోచర్ ను ఆవిష్కరించారు ...

**ఏలూరు/ముసునూరు, బ్యూరో చీఫ్ మార్చి 20:** ముసునూరు యంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం 11 కంపెనీలు ద్వారా 925 వివిధ రకాలు ఉద్యోగాలు అవకాశాలు జాబు మేళా బ్రోచర్ ను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నూజివీడు మండలం నూజివీడు శ్రీ శారద డిగ్రీ కళాశాలలో ఉదయం 9:30 గంటలకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అందుపుచ్చుకోవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా 925 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకుగాను 11 కంపెనీలకు సంబందించిన ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. యస్.సి.సి నుండి ఇంటర్, ఐ.టి.ఐ. డిగ్రీ, బి.ఫార్మసీ, బి.టెక్, యంబిఏ తదితర కోర్సులు పూర్తిచేసిన వారు ఈ జాబ్ మేళాలో పాల్గొని, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని తెలిపారు. జాబు మేళాకు హాజరు అయ్యే అభ్యర్థులు తమ బయోడేటా మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్ తో సహా హాజరు కావాలన్నారు.ఇతర వివరాలకు 8374039719, 9491694228 నెంబర్లకు,



కమాండ్ కంట్రోల్ రూమ్ 9988853335,8712655686, 8790118349, 8790117279 నెంబర్లకు సంప్రదించవచ్చని, నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పార్థసారధి విజ్ఞప్తి చేశారు.

# కర్నూలు నగరంలో ట్రాఫిక్ మళ్లింపు... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

## ప్రజలు సహకరించాలి.



**కర్నూలు నంది పత్రిక....** రంజాన్ పండుగను పురస్క రించుకుని శనివారం ఉదయం 6 గంటల నుంచి ప్రార్థనలు ముగిసే వరకు ట్రాఫిక్ మళ్ళింపు ఉంటుందని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు కర్నూలు టౌన్‌లోకి రాకుండా తిప్పమ్మ కొట్టం నుంచి నేషనల్ హైవే మీదికి మళ్లిస్తారు.ఆర్టీసీ బస్టాండు ఔట్ గేటు నుంచి ఆర్టీసీ బస్సులను బళ్లారి చౌరస్తా నుంచి గుత్తి పెట్రోల్ బంకు మీదుగా బిర్లా జంక్షన్, సీ. క్యాంపు సర్కిల్ నుంచి నంద్యాల చెక్‌పోస్టు మీదుగా మళ్లిస్తారు. అలాగే నంద్యాల చెక్‌పోస్టు నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను మద్దూరునగర్ నుంచి డైవర్షన్ చేసి బిర్లా జంక్షన్, గుత్తి పెట్రోల్ బంకు మీదుగా ఆర్టీసీ బస్టాండుకు మళ్లిస్తారు.

# జాబ్ క్యాలెండర్ తో యువతకు అండగా కూటమి ప్రభుత్వం...

## జాబ్ క్యాలెండర్ తో నిరుద్యోగులకు భరోసా.... కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

**కొత్తపేట బ్యూరో చీఫ్ మార్చి 20 నంది పత్రిక** యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ యువగలం పాదయాత్ర లో నారా లోకేష్ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ విడుదలకు కృషి చేసి యువతకు పెద్దన్న ల వ్యవహించారు అని ఎమ్మెల్యే ప్రశాంశించారు.ఉగాది సందర్భంగా ప్రభుత్వం 10,060 ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.జాబ్ క్యాలెండర్లో ప్రధానంగా విద్య, పోలీస్ శాఖలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు.ఇప్పటికే 20 నెలల్లోనే 6,28,347 ప్రైవేటు ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందన్నారు.వీటితో పాటు రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేసిందని, నేడు మరోసారి డీఎస్సీని, జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3,000 ఖాళీలను కేటాయించిందని,ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1,500 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తుందన్నారు.పరిపాలనా విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1,000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులు భర్తీ కాబోతున్నాయన్నారు.జాబ్ క్యాలెండర్ తో నిరుద్యోగులకు భరోసా లభిస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న జగన్ రెడ్డి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేసి ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించలేదన్నారు.వైసీపీ ప్రభుత్వంలో కొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు రాకపోగా కమీషన్ల కోసం ఉన్న కంపెనీలను తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్ ను నాశనం చేశారన్నారు.జగన్ పాలనలో యువత ఉద్యోగాలు,



ఉపాధి లేక వేలాదిమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.వైసీపీ హయాంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్లలో 24 శాతం నిరుద్యోగంతో అప్పట్లో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం ద్వారా నిరుద్యోగుల పట్ల, యువత పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను తెలుపుతుందన్నారు.

# ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఈనెల 25వ తేదీ లోగా నూరు శాతం పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు, బ్యూరో చీఫ్ మార్చి, 20: నంది పత్రిక** ఏలూరు జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ శాఖలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఈనెల 25వ తేదీ లోగా నూరుశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో శుక్రవారం జిల్లాలోని సంక్షేమ అభివృద్ధి శాఖలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలు, లక్ష్యసాధనలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న దృష్ట్యా అధికారులు తమ శాఖలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. డ్వాక్రా సంఘాల రుణలక్ష్యాలను పూర్తి చేయడంతోపాటు రుణాలతో స్వయం సహాయక సంఘాల మహిళలు ఉపాధి యూనిట్లు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ, ఎస్సి కార్పొరేషన్ ద్వారా యువత స్వయం ఉపాధికి రుణ మంజూరు లక్ష్యాలను పూర్తిచేసి, యూనిట్ల ఏర్పాటు వేగవంతం చేయాలన్నారు. పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ శాఖ, ఆర్ డబ్ల్యూ ఎస్., సమగ్ర శిక్ష, రోడ్లు, భవనాలు, వంటి ఇంజనీరింగ్ శాఖల అధికారులు చేపట్టిన నిర్మాణ పనులు పూర్తిచేసి, బిల్లులను చెల్లింపు నిమిత్తం వెంటనే ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాల సాధనలో వెనుకబడిన అధికారులపై చర్యలకు ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరుగుతుందని, అందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ హెచ్చరించారు. సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోనికి మరింత సమర్థవంతంగా తీసుకువెళ్లాలని, జిలాల్లో ప్రజల సంతృప్తి స్థాయి తక్కువగా ఉన్న ప్రభుత్వ సేవల విభాగంలో ప్రజల సంతృప్తి స్థాయిని మరింత పెంచేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ. భానుప్రతాప్, ఆర్. డబ్ల్యూ. ఎస్., ఎస్ఈ త్రినాధ్ బాబు, ఆర్అండ్ బి ఈఈ వై. వి. కిషోర్ బాబూజీ, డిఎంహెచ్ఓ డా. శోభ, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్, డిఈఓ వెంకటలక్ష్మమ్మ, ప్రభృతులు పాల్గొన్నారు.

# గ్రామ సీమలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలులో మండల ప్రజా పరిషత్తు అధికార్లు, పాలకవర్గ సభ్యులు పాత్ర కీలకం.

**గ్రామాల్లో త్రాగునీరు, సాగునీరుకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.**

**మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాలు ప్రజలకు, రైతులకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుని అమలు చెయ్యాలి.**

**రైతులకు లాభసాటి వ్యవసాయాన్ని అందించుటకు అధికార్లు ప్రత్యేక దృష్టి పెట్టాలి.**

**సర్వసభ్య సమావేశానికి మండల పరిషత్తు అధ్యక్షులు కొండా దుర్గా భవాని, రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ...**

**ఏలూరు బ్యూరో చీఫ్,మార్చి 20: నంది పత్రిక** ముసునూరు యంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మండల ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశానికి మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు కొండా దుర్గా భవాని అధ్యక్షత వహించగా, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 22 శాఖలు అధికారులు శాఖలు వారీగా ప్రగతిని వివరించారు. మండలంలో రూ 41.20 కోట్లుతో అభివృద్ధి పనులు, అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను యంపిడివో వివరించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేశారని, ముఖ్యముగా స్థానిక సంస్థలకు నిధులు మంజూరు చెయ్యక, అభివృద్ధి, సంక్షేమ పథకాలు కుంటుబడ్డాయని అన్నారు. ఒక సంవత్సరంలోనే మండలంలో రూ 41.20 కోట్లుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంజూరు అయ్యాయని, కొన్ని పూర్తయి, కొన్ని పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. మండలంలో 6 వేలు ఎకరాలు భూమి నిరుపయోగంగా ఉందని ఆ భూమిని సాగులోకి తెచ్చేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండలంలో 350 విద్యుత్తు ట్రాన్సుర్లు అవసరం ఉండగా 10 రోజుల్లో 150 ట్రాన్సుర్లను తెప్పించి ప్రయారిటీ ప్రకారం, పారదర్శకంగా ట్రాన్సుర్లు అమర్చుచున్నామని తెలిపారు. మిగతా ట్రాన్సుర్లు కూడా తెప్పించి ఎక్కడ కూడా లోవోల్టేజి సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలను గాడిలో పెట్టి, అభివృద్ధి, సంక్షేమ పథకాలు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రయోజనాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు కృషి చెయ్యాలని సూచించారు. ముఖ్యంగా గృహనిర్మాణ పథకాలు అమలులో పారదర్శకతను పాటిస్తూ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలతో సమన్వయం పెంచుకుని, ప్రభుత్వ సేవలను వేగవంతంగా అందించాలని అన్నారు. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు అమలులో స్థానిక సంస్థలు పాత్ర ఎంతో కీలకమని, కూటమి ప్రభుత్వం చేపడుతున్న గృహనిర్మాణ పథకాలు, మౌలిక వసతులు, తదితర అభివృద్ధి, సంక్షేమ పథకాలు పారదర్శకతతో అమలు చేసి, సమన్వయంతో పనిచేయ్యాలని సూచించారు. పెండింగులో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని, జఠిలం అయ్యిన సమస్యలు తన దృష్టికి తీసుకురావాలి అధికారులకు సూచించారు. ప్రజలు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే పరిస్థితి చెయ్యిదాటి సమస్యలు తలెత్తుతాయని అన్నారు. ఈ సమావేశంలో యంపిడివో పి.ఏసుబాబు, ఈవోపీఆర్డి బి.ఏ.సత్యనారాయణ, డిప్యూటీ తహశీల్దారు జి.పి.శర్మ, వివిధ శాఖలు అధికారులు, జడ్పీటీసీ సభ్యులు వరికూటి ప్రతాప్, యంపిటిసిలు, కో-ఆప్షన్ సభ్యులు, గ్రామ సర్పంచులు, యంపిడివో కార్యాలయం ఉద్యోగులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నైతిక విలువలు చెప్పే మీరు... పిల్లలకు మధ్యాహ్న భోజనం పథకం అవసరమా అని ప్రశ్నించడం సిగ్గుచేటు.

## అశోక్ ఏఐఎస్ఎఫ్ కర్నూలు నగర కార్యదర్శి

**కర్నూలు నంది పత్రిక....** గరికపాటి నరసింహారావు పేద పిల్లలకు అందించే మధ్యాహ్నభోజన పథకంపై అహంకారపు అక్కసు వెళ్ళగక్కడాన్ని ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా నగర కార్యదర్శి అశోక్ తీవ్రంగా ఖండించారు. వాఖ్యలను వెనక్కి తీసుకుని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు .ప్రవచనాల పేరుతో పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అమానవీయం. పిల్లలు కేవలం కోడిగుడ్డు కోసమే బడికి వస్తున్నారని, చదువు "మిధ్య" అయిపోయిందని అనడం పేద విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. మధ్యాహ్న భోజనం పిల్లలు బడికి వచ్చేందుకు, డ్రాపౌట్ తగ్గేందుకు దోహదపడిందని అనేక అంతర్జాతీయ అధ్యయనాలు చెబుతున్నాయి. విద్యార్థులను "శోభనం పెళ్లికొడుకు"తో పోల్చడం విద్యార్థి లోకాన్ని కించపరచడం. భారతదేశంలో 84% మంది తల్లులు, పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. కోడిగుడ్డును దానిని "గాడిద గుడ్డు" అని సంబోధించడం ఆకలిని కించపరచడం. విద్యార్థులకు భోజనం, పుస్తకాలు, యూనిఫాం అందించడం ప్రభుత్వ బాధ్యత. దానిని "బిచ్చం" అని పిలవడం సిగ్గుచేటు. గరికపాటి వ్యాఖ్యలు కనీస "విజ్ఞత లేనివి". ఏనాడయిన కార్పోరేట్లకు ఇచ్చే లక్షల కోట్ల రాయితీల గురించి మాట్లాడని గరికపాటు పేద పిల్లలకు అందించే భోజనంపై విషం కక్కటం దుర్మార్గం. గరికపాటి వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలి. పిల్లలను అవమానించిన గిరికపాటి నరసింహారవు క్షమాపణలు చెప్పాలని చెప్పారు.



# యువగళం పాదయాత్రలో నిరుద్యోగుల కష్టాలు చూశారు..

# నేడు ఉద్యోగాల క్యాలెండర్ ఇచ్చారు-

**ఎమ్మెల్యే ఆనందరావు**

**యువనేత లోకేష్ సంకల్పం.. రాష్ట్రంలో నిరుద్యోగ రహిత పాలన**

**టీచర్ పోస్టుల భర్తీకి కేరాఫ్ అడ్రస్ నారా చంద్రబాబు**

**20 నెలల్లో 6.5 లక్షల ఉద్యోగాలు..**

**ఉగాది వేళ జాబ్ క్యాలెండర్ ఒక వరం**

**25 లక్షల ఉద్యోగాలే లక్ష్యం..**

**యువతకు భరోసా**

**ప్రైవేట్ రంగంలో 6,28,347 మందికి ఉపాధి.. గర్వకారణమన్న ఎమ్మెల్యే, మరో 13,000 పైచిలుకు పోస్టులకు త్వరలో నోటిఫికేషన్లు**



అమలాపురం చీఫ్ బ్యూరో చీఫ్ మార్చి 20 నంది పత్రిక అమలాపురం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో గౌరవ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడారు. ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ, ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 20 నెలల కాలంలోనే యువతకు అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేటు రంగాల్లో భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించిందని ఆయన కొనియాడారు.

ఈ 20 నెలల స్వల్ప కాలంలోనే మెగా డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్, లెక్చరర్ మరియు అంగన్వాడీ పోస్టుల వంటి వివిధ నోటిఫికేషన్ల ద్వారా సుమారు 30,607 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే గారు వివరించారు. కేవలం ప్రభుత్వ రంగమే కాకుండా, ప్రైవేటు రంగంలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకువస్తూ సుమారు 6,28,347 ఉద్యోగాలను నిరుద్యోగ యువతకు అందించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఎంఎస్ఎంఈల ద్వారా 2,48,906 మందికి, జాబ్ ఫెయిర్లు మరియు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణల ద్వారా 1,46,627 మందికి ఉపాధి లభించిందని తెలిపారు. అలాగే పారిశ్రామిక రంగంలో 95,174, ఫుడ్ ప్రాసెసింగ్‌లో 64,035, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ రంగంలో 13,866 తో పాటు పర్యాటక రంగంలో 5,028 ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించిందని గణాంకాలతో సహా వివరించారు. భవిష్యత్తు ప్రణాళికల గురించి మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో సుమారు 23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా 21 లక్షల ఉద్యోగాలను కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆనందరావు తెలిపారు. చదువుకున్న ప్రతి యువకుడికి వారి అర్హతకు తగ్గట్టుగా ప్రభుత్వ లేదా ప్రైవేటు ఉద్యోగం వచ్చేలా ముఖ్యమంత్రి తీసుకుంటున్న చర్యలను నిరుద్యోగులందరూ గమనించాలని కోరారు. త్వరలోనే జాబ్ క్యాలెండర్ ప్రకారం గ్రూప్ 1, గ్రూప్ 2, మరో 3000 జూనియర్ లెక్చరర్ పోస్టులు, 1000 పోలీస్ ఉద్యోగాలు, కొత్త డీఎస్సీ మరియు యూనివర్సిటీల్లోని 1500 ఖాళీలను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు రాబోతున్నాయని ఆయన ప్రకటించారు. మొత్తం మీద ఈ పరిపాలనా కాలంలో 25 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.

ఇదే సందర్భంలో గత వైసీపీ ప్రభుత్వంపై ఎమ్మెల్యే గారు తీవ్ర విమర్శలు చేశారు. జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను వంచించారని, కనీసం ఒక్క డీఎస్సీ కూడా వేయకుండా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఉపాధి లేక జగన్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా 4,001 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవడం ఆ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. కేవలం చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్లు వస్తాయని, ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులందరూ టీడీపీ హయాంలో నియమితులైన వారేనని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపడానికి, మరిన్ని ఉద్యోగ అవకాశాలు పొందడానికి యువత అంతా కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబులి మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో గ్రాడ్యుయేట్లలో 24 శాతం నిరుద్యోగంతో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదికలను గుర్తు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ నిరుద్యోగుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తోందని అన్నారు. ఈ సమావేశంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడులి, నల్లా స్వామి, కర్రి రామస్వామి, మాడ మాధవి, బొర్రా వెంకటేశ్వరరావు ఇతర కూటమి నేతలు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య జూపాడు బంగ్లా



మార్చి 20: (నంది పత్రిక) మండల కేంద్రంలో ఎన్ ఎస్ సి క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న సంగిరెడ్డిఅశోక్ వయసు 30సంవత్సరాలు తండ్రి లేట్ ఎస్.రమణ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలు నుండి గ్రామంలోని పది ఎకరాల కౌలుకు తీసుకుని సాగు చేసేవారు. 19 లక్షల రూపాయలు అప్పులు చేశారు. వ్యవసాయం కలిసి రాక... సాగుకు పెట్టిన పెట్టుబడి రాక అప్పులు మరింత పెరిగే దిగుబడి రాకపోవడంతో అప్పులు తీర్చే పరిస్థితి లేకపోవడంతో అప్పులు ఎలా తీర్చాలో దిక్కు తోచక కుటుంబాన్ని పోషించలేక పిల్లల అవసరాలు తీర్చలేక తనలో తానే వేదన చెందేవాడు తన భార్య ఉగాది పండుగ నిమిత్తం పిల్లలను తోడుకొని పుట్టింటికి వెళ్లడం జరిగింది. ఒంటరిగా ఉన్న అశోక్ పదేపదే బాధపడుతూ నిస్సహాయ స్థితిలో అప్పుల బాధ తాళలేక అవమానం భరించలేక నిన్నటి రాత్రి బుధవారం భోజనం చేసి ఆత్మహత్య శరణంగా భావించి తన బెడ్ రూములో చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని తనవు చాలించాడు కుమారుని బెడ్రూంలో శబ్దం విని అశోక్ తల్లి సంగిరెడ్డి కళావతి బెడ్ రూమ్ లోకి వెళ్లి చూడగా అప్పటికే అశోక్ ఉరివేసుకొని మరణించాడని పోలీసులకు తెలిపింది. మృతుడి తల్లి ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి రైతు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నందికొట్కూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని తల్లి సంగారెడ్డి కళావతి ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నట్లు జూపాడుబంగ్లా ఎస్సై కె. మల్లికార్జున తెలిపారు.

## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూలు నంది పత్రిక.... జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు ఎంపీ బస్తిపాటి నాగరాజు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు..రంజాన్ పండుగ శాంతి, ఐక్యత, దానధర్మాలు మరియు మానవత్వానికి ఒక గొప్ప ప్రతీకని, నెల రోజుల కఠిన ఉపవాస దీక్ష అనంతరం వచ్చే ఈ పండుగ, మనుషుల మధ్య సోదరభావాన్ని, ప్రేమానురాగాలను పెంపొందిస్తుందన్నారు..ముస్లింలందరూ రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించిన ఎంపీ నాగరాజు...ముస్లిం మైనార్టీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, 2026-27 రాష్ట్ర బడ్జెట్ లో ముస్లిం మైనార్టల సంక్షేమం కోసం ప్రభుత్వం భారీగా 6,090 కోట్లు కేటాయించిందని తెలిపారు...

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

కోవెలకుంట్లమార్చి 20నందిపత్రిక కోవెలకుంట్ల పట్టణంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో కిషోర్( 15) అనే 10 వ తరగతి విద్యార్థి ట్రాక్టర్ కిందపడి దుర్మరణం పాలయ్యాడు. విద్యార్థి బనగానపల్లె మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు.ఇతని స్వగ్రామం బనగానపల్లె మండలం రామతీర్థం గ్రామము. పోలీసులు గాయపడిన విద్యార్థిని మెరుగైన చికిత్స కోసం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందాడని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యం డాలర్‌తో రూపాయి మారకం 93.15 కు చేరిక

మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ శుక్రవారం ట్రేడింగ్ ఆరంభంలో రికార్డు స్థాయిలో పతనమైంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ తొలిసారిగా 93.15 వద్దకు చేరింది. గల్ఫ్ దేశాల్లో ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చడం రూపాయి మారకం విలువపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇక బ్రెంట్ క్రూడ్ ధర ప్రస్తుతం బ్యారెల్ 100 డాలర్లకు పైనే కొనసాగుతోంది. ముడి చమురు సరఫరాలో అంతరాయాలు సుదీర్ఘకాలంపాటు కొనసాగుతాయన్న భయాలు బ్రెంట్ క్రూడ్ ధరలు పైకి ఎగబాకేలా చేస్తున్నాయి. చమురు ధరలు పెరిగే కొద్దీ డాలర్‌కు డిమాండ్‌కు పెరిగి రూపాయి విలువపై ప్రతికూల ప్రభావం పడుతోందని నిపుణులు చెబుతున్నారు. మధ్యప్రాచ్య ఉద్రిక్తతలు స్టాక్ మార్కెట్‌పైనా తీవ్ర ప్రభావం చూపించాయి. గురువారం గ్లోబల్ మార్కెట్స్‌లో ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెగబడటంతో సూచీలు కుప్పకూలాయి. డాలర్‌పై పెట్టుబడులు పెరగడంతో అమెరికన్ కరెన్సీ మరింత బలపడింది. ఫలితంగా రూపాయి సహా అనేక వర్ధమాన దేశాల కరెన్సీలపై ప్రతికూల ప్రభావం పడిందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. వ్యవస్థాగత మదుపర్లు కూడా భారత్ నుంచి పెట్టుబడులు ఉపసంహరించుకోవడంతో రూపాయి విలువపై ఒత్తిడి మరింత పెరిగింది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ద్రవ్యపరపతి విధానం కూడా ఈ పరిస్థితికి కొంత దోహదపడిందని నిపుణులు చెబుతున్నారు. ద్రవ్యోల్బణం ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో యూఎస్ ఫెడ్ వడ్డీ రేటులో కోత పెట్టేందుకు సంకోచిస్తోంది. దీంతో, పెట్టుబడిదారులకు డాలర్ మరింత ఆకర్షణీయంగా మారి వర్ధమాన మార్కెట్స్ నుంచి నిధులు తరలి పోతున్నాయని నిపుణులు చెబుతున్నారు.

## మరోమారు పెరిగిన బంగారం ధరలు

**పదిగ్రాముల బంగారంపై 650 పెరుగుదల**

**లాభాలతో మొదలైన స్టాక్ మార్కెట్లు**

మధ్య ప్రాచ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం భారీగా పతనమైన బంగారం ధర శుక్రవారం స్వల్పంగా కోలుకుంది. దేశంలో మేలిమి బంగారం ధర సగటున రూ.650ల మేర పెరిగింది. 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ.600ల మేర పెరిగింది. వెండి ధర మాత్రం తిరోగమనంలో కొనసాగుతూ మరో రూ.5 వేల మేర తగ్గింది (ఉనీటె, ఃూతిలె।స ఖసతిఇ।బ నీని ఓజీసఇర 20). గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,50,930కు పెరిగింది. నిన్నటితో పోలిస్తే ధర రూ.650ల మేర ఎగబాకింది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర కూడా రూ.600ల మేర పెరిగి రూ.1,38,350కు చేరుకుంది. నగరంలో వెండి ధర మాత్రం దాదాపుగా నిన్నటి స్థాయిలోనే కొనసాగుతోంది. కిలో వెండి ప్రస్తుతం రూ.2,64,900గా ఉంది. ఇతర ప్రధాన నగరాల వారీగా చూస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,630గా ఉంది. ఢిల్లీలో రూ.1,51,080గా, ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,50,930గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ బంగారం ధర రూ.1,38,990గా ఢిల్లీలో రూ.1,38,500 వద్ద కొనసాగుతోంది. ముంబై, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో రూ.1,38,350గా ఉంది. దేశంలోని పలు నగరాల్లో వెండి ధరలు తగ్గాయి. కిలో వెండి చెన్నైలో రూ.2,64,900గా ఉంది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు నగరాల్లో కిలో వెండి రూ.2,55,000 వద్ద కొనసాగుతోంది. ఇకపోతే మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం అద్భుతమైన రికవరీని సాధించాయి. ఆరంభంలో ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ, ఇన్వెస్టర్ల కొనుగోళ్ల మద్దతుతో ఒక దశలో సెన్సెక్స్ 900 పాయింట్లు, నిఫ్టీ 23,300 పాయింట్ల మార్కును దాటి దూసుకుపోయాయి. గత కొన్ని రోజులుగా పడుతున్న మార్కెట్లలో షేర్లు తక్కువ ధరకే లభిస్తుండటంతో దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఆఎఎబ), రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా కొనుగోళ్లు చేపట్టారు. మరోవైపు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల తగ్గింపుపై సానుకూల సంకేతాలు ఇవ్వడం ప్రపంచ మార్కెట్లకు బలాన్ని ఇచ్చింది. ఇది భారత మార్కెట్లలో కూడా ఉత్సాహాన్ని నింపింది. ఈ రోజు ట్రేడింగ్‌లో బ్యాంకింగ్, ఐటీ, ఆటోమొబైల్ రంగాలు అగ్రగామిగా నిలిచాయి. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ వంటి బ్లూ-చిప్ షేర్లు మార్కెట్‌ను ముందుకు నడిపిస్తున్నాయి.

## చంద్రగిరిలోనే తిష్టవేసిన గజరాజులు

చంద్రగిరి మండలం, ఎల్లంప్లలెలో ఏనుగుల మంద కలకలం రేపింది. గత వారం రోజులుగా గ్రామంలోనే గజరాజులు తిష్ఠ వేశాయి. రాత్రి వేళల్లో పంట పొలాలపై ఏనుగులు విరుచుకుపడుతున్నాయి. ఏనుగుల దాడిలో పంటలు దెబ్బతిన్నాయి. ఏనుగుల నుంచి తప్పించుకునే క్రమంలో పశువుల కాపరి ముత్తు రామయ్యకు గాయాలయ్యాయి.

## నేడు రంజాన్ సెలవు

**నేటి పదో తరగతి పరీక్ష ఎప్రిల్ 2కు వాయిదా**

రంజాన్ సెలవును ఈ నెల 21వ తేదీ శనివారానికి మార్పు చేస్తూ ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. మొదట మార్చి 20 న ప్రభుత్వం రంజాన్ సెలవుగా ప్రకటించింది. మతపెద్దల నిర్ణయం మేరకు 21వ తేదీ శనివారం రంజాన్ పర్వదినాన్ని నిర్వహిస్తుండటంతో ఆ రోజును సెలవుగా ప్రకటిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శుక్రవారం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు యథావిధిగా పనిచేస్తాయని తెలిపింది. కాగా శనివారం జరగాల్సిన పదో తరగతి ఇంగ్లీష్ పరీక్షను వాయిదా వేసినట్లు అధికారులు ప్రకటించారు. ఈ పరీక్షను ఏప్రిల్ 2 న నిర్వహించనున్నట్లు తెలిపారు.

## అకాల వర్షంతో అన్నదాతల కుదేలు

**దెబ్బతిన్న పలు రకాల పంటలు**

**భారీగా నష్టపోయామని ఆందోళన**

**రైతులను ఆదుకుంటామన్న మంత్రి అచ్చన్నాయుడు**

అకాల వర్షాలకు పంట నష్టపోయిన ప్రతి రైతుకూ సాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. అకాల వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాబోయే 3-4 రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతుల్ని అప్రమత్తం చేయాలని అచ్చెన్నాడు చెప్పారు. దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించాలని అన్నారు. అధికారులు నష్టం వివరాలను ఎప్పటికప్పుడు సేకరించాలని సూచించారు. ఇకపోతే వరుసగా రెండో రోజూ అకాల వర్షాలు కురవడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని అన్నదాతలు కన్నీరుమున్నీరు అవుతున్నారు. గురువారం కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు, ఒకటి, రెండుచోట్ల భారీవర్షాలు కురిశాయి. గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60 కి.మీ. వేగంతో గాలులు వీచాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి, జి.మాడుగులలో వడగళ్లు పడ్డాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో గురువారం కురిసిన మోస్తరు వర్షాలకు మొక్కజొన్న, మినుము, పెసర పంటలు మళ్లీ తడిచాయి. తడిచిన కారణంగా కాయలు రాలిపోతాయని, మినుము రంగుమారిపోతుందని, గింజలు రంగు మారిపోతాయని, రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ, పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో మొక్కజొన్న పంట నేలవాలింది. లంక భూముల్లో కోత అనంతరం ఆరబెట్టిన మిర్చిపంట, ఉడకబెట్టి ఆరబోసిన పసుపు తడిచిపోయాయి. నెల్లూరు జిల్లాలో బుధ, గురువారాల్లో రాత్రిపూట కురిసిన వర్షాలకు కోతకు వచ్చిన వరి పైరు దెబ్బతినగా, మామిడి పూత, పిందెలు నేలరాలాయి. రాపూరు మండలం గోనుపల్లిలో వడగండ్ల వానకు దాదాపు 100 ఎకరాలకుపైగా వరి నేలవాలింది. రాంకూరు, గరిమెనపెంట గ్రామాల్లోని 100 ఎకరాల్లో మామిడి తోటల్లోని పూత, పిందె నేలరాలింది. నిమ్మ తోటల్లో పండ్లు రాలిపోయాయి. అనంతసాగరం మండలం పాతదేవరాయపల్లి, లింగంగుంట, మంగుపలి,?ల కామిరెడ్డిపాడు, అనంతసాగరం గ్రామాల్లో వరి దెబ్బతినగా, గుడిగుంట, గౌరవరం, గుడిగుంట గ్రామాల్లో మిరప, బొప్పాయి, పత్తి మెట్ట పైర్లు దెబ్బతిన్నాయి. కొండాపురం, జలదంకి మండలాల్లో వరి కోతలు పూర్తి చేసిన రైతులు గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి ధాన్యం రాశులను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అనంతపురం జిల్లాలో రైతులకు రూ.1.29 కోట్ల పంటనష్టం వాటిల్లినట్టు అంచనావేశారు. శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం ఎర్రోనిపల్లిలో వడగండ్ల వానకు కర్బూజ పంట ధ్వంసమైంది. తిరుపతి జిల్లాలో 1070 ఎకరాల్లో అరటి, వరి, తమలపాకు పంటలు దెబ్బతిన్నాయి. రైతులకు సుమారు రూ.10.25 కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. బాపట్ల జిల్లాలో గురువారం జల్లులు కురవడంతో కల్లాల్లో ఆరబెట్టిన మిర్చిని కాపాడుకోడానికి రైతులు శ్రమించాల్సి వచ్చింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు గ్రామాల్లో గురువారం వడగళ్లు పడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పూత, పిందె దశలో ఉన్న మామిడి పంటకు నష్టం వాటిల్లింది. కాపు దశలో ఉన్న జీడిమామిడి సైతందెబ్బతిందని రైతులు చెబుతున్నారు. రానున్న 24 గంటల్లో కోస్తా, రాయలసీమల్లో పలుచోట్ల పిడుగులతో వర్షాలు పడతాయని, గంటకు 40 నుంచి 50, అప్పుడప్పుడు 60కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 23 వరకు కోస్తా, రాయలసీమలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో విస్తృతంగా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైసీపీ యువ నేత కాటసాని ఓబుళరెడ్డి



బనగానపల్లె మార్చి 20నందిపత్రికబనగానపల్లె పట్టణం అవుకు మెట్ట షియా ఇభాదత్ ఖానా నిర్వాహకుల ఆహ్వానం మేరకు రంజాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి ఈ సందర్భంగా యువనాయకుడు కాటసాని ఓబుళరెడ్డి మత గురువు మౌలానా ఔన మహమ్మద్ కి శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు.బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ కాటసాని ఓబుల్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. విందు కార్యక్రమం లో సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,అంబటి రవికుమార్ రెడ్డి,పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి,మౌజన్ మూర్తుజా హుస్సేన్,విశ్రాంత అధికారి హుస్సేన్ బేగ్,హాజీ హుస్సేన్, సబ్దర్ హుస్సేన్,అలీ అబ్బాస్,మహమ్మద్ భాషా,మెకానిక్ అబెద్ హుస్సేన్,ఆదిల్ హుస్సేన్,అమీర్ హుస్సేన్, మహేది హుస్సేన్, సాదక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ప్యాపిలి మండలంలో విషాదం: ఈతకు వెళ్లి వ్యక్తి గల్లంతు



నంది పత్రిక - ప్యాపిలి ప్యాపిలి మండల పరిధిలోని ఊటకొండ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వెంకటకృష్ణ అనే వ్యక్తి స్థానిక చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతయ్యారు.స్థానికుల కథనం ప్రకారం.. వెంకటకృష్ణ సరదాగా ఈత కొట్టేందుకు చెరువులోకి దిగారు. అయితే ఎంతసేపటికీ ఆయన బయటకు రాకపోవడంతో ఒడ్డున ఉన్న వారు ఆందోళన చెంది వెంటనే కుటుంబ సభ్యులకు అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు మరియు రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. తహసీల్దార్ స్వయంగా ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. స్థానిక గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలను పర్యవేక్షించారు. గంటల తరబడి గాలించినప్పటికీ వెంకటకృష్ణ జాడ లభ్యం కాలేదు. సాయంత్రం కావడంతో వెలుతురు లేక గాలింపు చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది.చీకటి పడటంతో గాలింపును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. రేపు శనివారం ఉదయాన్నే గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేస్తామని తహసీల్దార్ స్పష్టం చేశారు. వెంకటకృష్ణ గల్లంతు కావడంతో ఊటకొండ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఆయన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# వాడపల్లి వెంకన్నకు రూ.17లక్షల విలువైన 108 గ్రాముల బంగారు శఠగోపాన్ని కానుకగా ఇచ్చిన భక్తులు...





### ఎమ్మెల్యే బండారు సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి కానుకను సమర్పించిన ఉద్దరాజు సోదరులు...

**కొత్తపేట బ్యూరో చీఫ్ మార్చి 20 నంది పత్రిక** కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి వారికి పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి చెందిన ఉద్ధరాజు రాఘవరాజు, సూర్యనారాయణరాజు సోదరులు తమ మాతృమూర్తి ఉద్ధరాజు సత్యవతమ్మ పేరు మీద రూ. 17 లక్షల విలువైన 108 గ్రామాల బంగారు శఠగోపాన్ని కానుకగా స్వామివారికి సమర్పించారు. శుక్రవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే బండారు సమక్షంలో ఈ కానుకను ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు, ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజులకు ఉద్ధరాజు సోదరులు అందజేశారు. దాతలను ఎమ్మెల్యే బండారు అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే బండారు ఆలయంలో జరుగుతున్న ఉచిత క్యూలైన్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులను పరిశీలించారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. వృద్ధులకు, చిన్నారులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయానికి వచ్చిన ప్రతి భక్తునికి సంతృప్తికరంగా స్వామి దర్శనం జరిగేలా చూడాలన్నారు.





# అభిశంసనతో సాధించేదేమిటి ?

సర్ ప్రక్రియలతో అనేక రాష్ట్రాల్లో లక్షల ఓట్లు తొలగించారు. అయితే తొలగించిన ఓట్లకు సంబంధించి ఎక్కడా పెద్దగా ఫిర్యాదులు అందలేదు. దీంతో ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆయా పార్టీలు తిరిగి అధికారం పొందుతాయా అన్న సందేహంలో ఉన్నాయి. ప్రధానంగా బెంగాల్లో మమతా బెనర్జీకి అధికార భయం పట్టుకుంది. సర్‌తో బెంగాల్లో 60 లక్షలకు పైగా ఓట్లు తొలగించారని తెలుస్తోంది. సర్ ప్రక్రియ ముగిసిన తరవాత వివిధ రాష్ట్రాలకు ఎన్నికల నగారా మోగింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దఫాల్లోనూ, మిగిలిన చోట్ల ఏప్రిల్ 9న ఒకే దఫాతో ఎన్నికలు ముగుస్తాయి. ఐదు అసెంబ్లీల పరిధిలో 824 స్థానాలకు జరగనున్న ఈ ఎన్నికల్లో ఎస్‌ఐఆర్ పక్రియతో సుమారు కోటీ 40 లక్షల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. అయితే ఏ రాష్ట్రంలోనూ ప ఎద్దగా వ్యతిరేకత రాలేదు. వ్యతిరేకత కేవలం మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారి నుంచి వచ్చాయి. తాము ఓట్లు కోల్పోయామని పదుల సంఖ్యలో కూడా ఎవ్వరూ ముందుకు రాకపోవడం గమనించాలి. అయితే ఓటు నమోదులో ఇప్పటికీ శాస్త్రీయ పద్ధతిని అవలంబించడం లేదు. పక్కాగా ఓటరు కార్డు దక్కడం లేదు. ఓటు నమోదు మొదలు, ఓటు తొలగింపు వరకు అంతా గందరగోళంగా సాగుతోంది. ఈ క్రమంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారు. ఎన్నికల కమిషన్ ఓ రాజ్యాంగ ప్రతిపత్తి గలిగిన సంస్థ. దాని పని అది చేసుకుంటూ పోతున్నది. ఎవరు అధికారంలో ఉన్నా, ఎన్నికల కమిషన్ పనిచేస్తూనే ఉంది. కానీ విపక్ష కాంగ్రెస్, తదితర పార్టీలకు ఇది మింగుడు పడడం లేదు. అందుకు జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన నోటీసులు ఇచ్చారు. ఇది కేవలం రాజ్యాంగ సంస్థ నిజాయితీని నిలదీయడం తప్ప మరోటి కాదు. ఇప్పటికే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం ప్రవేశ పెట్టిన కాంగ్రెస్ తదితర పక్షాలు తలబొప్పి కట్టించుకున్నాయి. ఇకపోతే రానున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 17.4 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల పరిశీలన సర్ పేరుతో తొలగించండతో తట్టుకోలేక పోతున్న ఓట్లను ప్రతిపక్షాలు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను నిలదీసే లక్ష్యంతో అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టారని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. బెంగాల్, అసోం లాంటి రాష్ట్రాల్లో పక్కనే ఉన్న బంగ్లా జాతీయు ఓట్లను తొలగించే ప్రక్రియ జరగింది. అక్రమంగా ఇక్కడ తిష్టవేసి ఓటర్లుగా మారారు. వారే రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉండాలో నిర్ణయించే దశకు చేరుకున్నారు. మరో వైపు ఒక్క చట్టబద్ధమైన ఓటరు కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా చూశామని సిఇసి జ్ఞానేష్ కుమార్ స్పష్టం చేశారు. ఒక్క అనర్హుడు కూడా ఓటు వేసే అవకాశం లేకుండా చూడటమే తన లక్ష్యమని చెప్పారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తులతో సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన అప్పిలేట్ ట్రిబ్యునళ్లు రోజుకు లక్ష వరకూ ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాయి. నోటిఫికేషన్ రాగానే బెంగాల్ సిఎస్, డిజిపి, హోం శాఖ కార్యదర్శి, కొల్‌కతా సిపిలను ఇసి బదిలీ చేయడం ద్వారా మమతకు వత్తాసుగా ఉన్న వారిని తొలగించింది. పశ్చిమ బెంగాల్‌లో పగ్గాలు చేజిక్కించుకోవాలని, కేరళం, తమిళనాడులోనూ అధికారం నిలబెట్టుకునేందుకు ఆయా పార్టీలు చేస్తున్న ప్రయత్నాలకు నిజంగానే సర్ విఘాతం కలిగించి ఉంటుంది. ఓ వైపు మత విద్వేషాలు, హింసను రెచ్చగొట్టడం ద్వారా కుల, మత విభజనను తీసుకురావడం ద్వారా మరోమారు అధికారంలో కొనసాగాలని మమతా బెనర్జీ, స్టాలిన్ లాంటి వారు ఎత్తులు వేస్తున్నారు. అందుకే మమతా బెనర్జీ ఏకంగా 50శాతం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించింది. తమిళనాడులో డిఎంకె నేతృత్వంలోని ప్రభుత్వం రెండోసారి అధికారాన్ని నిలబెట్టు కునేందుకు ప్రజాతీర్పును కోరుతోంది. పదేళ్ల పాలనలో అభివృద్ధి చెందిన దేశాల జీవన ప్రమాణాలతో పోటీ పడేలా కేరళంను తీర్చిదిద్ది, తీవ్ర పేదరికాన్ని తరిమేసి, ఎన్నో ఉద్యోగావకాశాలు కల్పించినట్లు పినరయి విజయన్ నేతృత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ చెప్పుకుంటోంది. ప్రజానుకూల పాలనకు, ప్రజలపై ఉన్న నమ్మకానికి ప్రతీకగా మరోమారు విజయం సాధిస్తామని చెబుతోంది. అయిదు రాష్ట్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, ప్రజాస్వామ్య యుతంగా జరగాలని కోరుకుంటున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. అయితే జ్ఞానేశ్ కుమార్‌ను అభిశంసిండం అంత సులువు కాదు. అధికార ఎన్‌డిఎ పూర్తి మద్దతుతో ఉండండతో ఈ ప్రయత్నం ఎరవేరక పోవచ్చు. అలాగే సర్ ప్రక్రియను అడ్డుకోవడం ద్వారా బీహార్‌లో కాంగ్రెస్ తలబొప్పి కట్టించుకుంది. మమతా బెనర్జీ కూడా సుప్రీంతో చివాట్లు తింది. ఇవన్నీ మరచి వీరు చేస్‌ప ప్రయత్నాలతో రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసే పని తప్ప మరోటి కాదని గుర్తించాలి. అలాగే అధికారంలో ఉంటూ మమతా బెనర్జీ లాంటి వారు రాజ్యాంగ విరుద్ద చర్యలకు పాల్పడడం క్షమించరాని నేరంగా పరిగణించాలి.

# హర్మూజ్ విముక్తికి అమెరికా యత్నాలు

హర్మూజ్‌పై పట్టుకు అమెరికా యత్నాలు ప్రారంభించింది. ఇరాన్ క్షిపణులను, డ్రోన్లు, బోట్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం అవుతోంది. హర్మూజ్ విముక్తికి యూరోపియన్ దేశాలు సైతం మద్దతుగా ముందుకు సాగనున్నాయి. ప్రపంచ చమురు జీవనాడి హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు కీలక పోరును అమెరికా మొదలుపెట్టింది. ఇందుకోసం తీర ప్రాంతంలో ఇరాన్ మోహరించిన క్షిపణి లాంచర్లు, డ్రోన్లు, బోట్లు వంటి లక్ష్యాలను ఛేదించేందుకు తక్కువ ఎత్తులో ఎగిరే అపాచీ అటాక్ హెలికాప్టర్లు , తక్కువ ఎత్తులో ఎగిరే విమానాలను రంగంలోకి దింపినట్లు అమెరికా సైనికాధికారులను ఉటంకిస్తూ కథనంలో వెల్లడించింది. అమెరికా ఛైర్మన్ ఆఫ్ ది జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ జనరల్ డాన్ కెయిన్ ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిపింది. ఈ జలసంధిలో ఇరాన్ సీమైన్స్, బోట్స్, మిసైల్స్ నుంచి ఎదురయ్యే ప్రమాదాల్ని అరికట్టేందుకు ఈ ఆపరేషన్ ప్రారంభించారు. ఈ ప్రాంతాన్ని దిగ్బంధిస్తూ ఇరాన్ పరిచిన ఉచ్చులను పూర్తిగా తొలగించడానికి వారానికి పైగా సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ జలసంధి మూసివేతతో చమురు ధరలు 119 డాలర్లను తాకిన విషయం తెలిసిందే. భారీ ఆయుధాలతో ఎ-10 యుద్ధ విమానాలకు తోడు అపాచీ అటాక్ హెలికాప్టర్లను కూడా పంపించింది. ఇవి హర్మూజ్ జలసంధిపై అతితక్కువ ఎత్తులో ఎగురుతూ శత్రులక్ష్యాలను మట్టుబెడుతున్నాయి. ఎ-10 యుద్ధ విమానాలు దక్షిణ తీర ప్రాంతాల్లోని ఇరాన్ ఫాస్ట్ అటాక్ క్రాఫ్ట్‌లను లక్ష్యంగా చేసుకొన్నట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో తమ మిత్ర దేశాలు కొన్ని అటాక్ డ్రోన్లను ఎదుర్కోవడానికి అపాచీ హెలికాప్టర్లను రంగంలోకి దించినట్లు జనరల్ డాన్ కెయిన్ వెల్లడించారు. అయితే.. ఆ దేశాల పేర్లు చెప్పేందుకు నిరాకరించారు. వాస్తవానికి కొన్నాళ్ల నుంచే ఎ-10, అపాచీ హెలికాప్టర్లు ఈ పనిచేస్తున్నట్లు చెప్పారు. వీటికి అండగా ఇప్పటికే ఆ ప్రాంతంలో ÷టైర్ జెట్లు కూడా పనిచేస్తున్నాయి. ఇప్పటివరకు 120 నౌకలను పేల్చేసినట్లు రక్షణ మంత్రి పీట్‌హెగ్సెత్ వెల్లడించిన విషయం తెలిసిందే. అమెరికా ఎ-10 విమానాలను పదాతి దళాలకు క్లోజ్‌ఎయిర్ సపోర్ట్ మిషన్ల కోసం నిర్మించారు. తాజాగా ఇప్పుడు వాటిని నౌకలను ధ్వంసం చేయడానికి

వినియోగిస్తున్నారు. దీని ముక్కుపై 30 ఎంఎం గన్ ఉండగా.. రెక్కలపై బాంబులు అమర్చి ఉంటాయి. అమెరికా ఎ-10 విమానాలు జోర్డాన్ కేంద్రంగా ఉన్నాయి. వీటిని గతంలో ఐసిస్‌పై ఆపరేషన్లకు వాడారు. ఇప్పటికే దాదాపు 2,200 మంది అమెరికా మెరైన్ కమాండోలు ఇరాన్ యుద్ధంలో పాల్గొనేందుకు బయల్దేరారు. వీరు ఇరాన్ దక్షిణతీరంలోని ద్వీపాలను స్వాధీనం చేసుకొని హర్మూజ్ జలసంధిపై పట్టు సాధించాలన్నది వ్యూహంగా కనిపిస్తోంది. ఇదిలావుంటే హార్మూజ్ జలసంధి రక్షణ ప్రయత్నాల్లో చేరేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అలాగే ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి చర్యలు తీసుకుంటామని ఐరోపా దేశాలైన బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, జపాన్ మరియు కెనడాలు ఓ సంయుక్త ప్రకటనలో తెలిపాయి. గల్ఫ్‌లో నిరాయుధ వాణిజ్య నౌకలపై ఇరాన్ ఇటీవల జరిపిన దాడులను, చమురు మరియు గ్యాస్ సహా పౌర మౌలిక సదుపాయాలపై జరిపిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటన పేర్కొంది. హార్మూజ్ జలసంధిని మూసివేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. తీవ్రమవుతున్న ఘర్షణ పట్ల మేము తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నాము. ఇరాన్ తన బెదిరింపులను, డ్రోన్ మరియు క్షిపణి దాడులను, వాణిజ్య నౌకాయానానికి జలసంధిని అడ్డుకునే ఇతర ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 2817కు కట్టుబడి ఉండాలని పిలుపునిస్తున్నామని పేర్కొంది. జలసంధి ద్వారా సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించడానికి తగిన ప్రయత్నాలకు సహకరించేందుకు మేము సిద్ధంగా ఉన్నాము. సన్నాహక ప్రణాళికలో నిమగమైన దేశాల నిబద్ధతను మేము స్వాగతిస్తున్నామని ప్రకటన పేర్కొంది. వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను సమన్వయంతో విడుదల చేయడానికి అధికారం కల్పించిన అంతర్జాతీయ ఇంధన సంస్థ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము. ఉత్పత్తిని పెంచడానికి కొన్ని ఉత్పాదక దేశాలతో కలిసి పనిచేయడంతో సహా, ఇంధన మార్కెట్లను స్థిరీకరించడానికి ఇతర చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

# మధ్యప్రాచ్యంలో తగ్గని ఉద్రిక్తతలు

## అమెరికా ,ఇజ్రాయిల్‌లకు మద్దతు ఇస్తే దాడులు తప్పవు

## గల్ఫ్ దేశాలకు ఇరాన్ గట్టి హెచ్చరికలు

మధ్యప్రాచ్యంలో యుద్ధ ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరిన తరుణంలో, ఇరాన్ తన పొరుగు దేశాలకు కీలక విజ్ఞప్తి చేస్తూనే పరోక్ష హెచ్చరికలు జారీ చేసింది. తమపై దాడులు చేయడానికి అమెరికాకు, ఇజ్రాయెల్‌కు తమ భూభాగాలను లేదా సైనిక స్థావరాలను ఉపయోగించుకోనివ్వవద్దని పశ్చిమాసియా దేశాలను ఇరాన్ కోరింది. ప్రస్తుత సంక్షోభానికి ప్రాంతీయ దేశాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలే ముఖ్య కారణమని ఇరాన్ విదేశాంగ శాఖ పేర్కొంది. ఈ స్థావరాల నుంచే తమపై దాడులు జరుగుతున్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. ఐక్యరాజ్యసమితి చార్టర్, అంతర్జాతీయ చట్టాల ప్రకారం.. ఏ దేశం కూడా తన భూభాగాన్ని వేరొక దేశంపై దాడి చేయడానికి మూడవ పక్షానికి ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఇవ్వకూడదని ఇరాన్ గుర్తు చేసింది. అమెరికా దాడులకు సహకరించే లేదా సౌకర్యాలు కల్పించే దేశాలను కూడా దురాక్రమణలో భాగస్వాములుగానే పరిగణిస్తామని, అటువంటి స్థావరాలు తమకు 'లక్ష్యాలు' అవుతాయని ఇరాన్ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ హెచ్చరించారు. తమ సార్వభౌమాధికారంపై దాడులు జరిగితే, అంతర్జాతీయ చట్టాల ప్రకారం తమను తాము రక్షించుకునే హక్కు తమకు ఉందని ఇరాన్ స్పష్టం చేసింది. సౌదీ అరేబియా వంటి దేశాలు చేస్తున్న వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, ఈ ప్రాంతంలో అస్థిరతకు అమెరికా, జియోనిస్ట్ (ఇజ్రాయెల్) శక్తులే కారణమని ఇరాన్ విమర్శించింది.

# ఎరువుల ఉత్పత్తికి ఇంధన పోటు

## ఎరువుల సరఫరాను నిలివిపేయనున్న చైనా

## భారత్ తదితర దేశాలకు రవాణ ఆపే చర్యలు

## పలుదేశాల వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం

ముడి చమురు సరఫరాలో అవాంతరాలతో ఇక్కట్ల పాలవుతున్న ప్రపంచదేశాలకు కొత్త సమస్య వచ్చి పడేటట్టు ఉందన్న భయాలు నెలకొన్నాయి. ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలు ఇప్పటికే చమురు సరఫరా సమస్యలు ఎదుర్కొంటున్నాయి. మరోవైపు ప్రపంచంలోని అతిపెద్ద ఎరువుల ఎగుమతిదారుల్లో ఒకటిగా ఉన్న చైనా యుద్ధ ప్రభావం వల్ల.. జెట్ ఇంధనం, డీజిల్, ఎరువుల ఎగుమతులపై పలు నిబంధనలు విధించడానికి చర్యలు తీసుకుంటోంది. దీంతో ప్రపంచ మార్కెట్‌లో యూరియా కొరత ఏర్పడే అవకాశం ఉందని వ్యవసాయ ఆధారిత దేశాల్లో ఆందోళన నెలకొంది.ఎరువుల ఎగుమతుల్లో ప్రపంచంలో నెం.2గా ఉన్న చైనా వీటి ఎగుమతులపై ఆంక్షలకు సిద్ధమైంది. ఎగుమతుల్లో కోత పెట్టాలని చైనా ఆర్థిక ప్రణాళిక సంస్థ ఎన్‌డీఆర్‌సీ దేశీయ సంస్థలకు సూచించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో జెట్ ఫ్యుయెల్, డీజిల్, కిరోసిన్‌ల ఎగుమతులను తగ్గించాలని గత నెలలో ఎన్‌డీఆర్‌సీ సూచించింది. దేశీయ ఇంధన, ఆహార అవసరాల కోసం చైనా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తోందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. చైనా ఎరువులు ఆస్ట్రేలియా, వియత్నాం వంటి దేశాలతో పాటు భారత్‌కూ ఎగుమతి అవుతుంటాయి. కొన్ని దేశాలకు ఎగుమతులను నిలిపివేయాలని తమకు ఆదేశాలు అందాయని షాండాంగ్ ప్రావిన్స్‌లోని ఒక ఫర్టిలైజర్ సంస్థ అధికారి పేర్కొన్నారు. అయితే, ఈ ఆంక్షల విషయమై చైనా ఇంకా అధికారికంగా స్పందించలేదు. ఎగుమతులకు బ్రేకులు తప్పవని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడు తున్నాయి. దేశీయ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసేందుకు చైనా అన్ని చర్యలు తీసుకుంటుందని అంటున్నాయి. ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ డేటా ప్రకారం, ఎరువుల ఎగుమతుల్లో రష్యా నెం.1 కాగా రెండో స్థానంలో చైనా ఉంది. జెట్ ఫ్యుయెల్ ఎగుమతి చేసే దేశాల్లో చైనా ఆరవ స్థానంలో ఉంది. అంతర్జాతీయ వాణిజ్య కేంద్రం డేటా ప్రకారం.. జెట్ ఇంధనం, డీజిల్, కిరోసిన్‌ల విదేశీ రవాణాను నిలిపివేయాలని చైనా జాతీయ అభివృద్ధి, సంస్కరణల కమిషన్ అక్కడి పరిశ్రమ వర్గాలకు ఆదేశాలు జారీ చేసింది. మార్చి మధ్య నుంచే నైట్రోజన్, పొటాషియం ఎరువుల మిశ్రమాలపై నిబంధనలు విధించింది. ఇప్పటికే యూరియా ఎగుమతిని బ్యాన్ చేసిన బీజింగ్.. అమ్మోనియా సల్ఫేట్ ఎగుమతికి మాత్రం అనుమతినిచ్చింది. ఇంధన, ఆహార నిల్వలు పరిరక్షించుకోవడానికి, దేశీయ మార్కెట్‌ను కాపాడుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని చైనా ప్రభుత్వం అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. అయితే భారత్‌కు ఎరువుల ఎగుమతిని నిలిపివేయాలని చైనాలోని షాన్‌డాంగ్ ప్రావిన్స్‌లోని ఓ ఎరువుల తయారీ సంస్థకు ప్రభుత్వ ఆదేశాలు వచ్చినట్లు అక్కడి ఉద్యోగులు వెల్లడించారు. బీజింగ్ నుంచి ఆస్ట్రేలియా, వియత్నాం, భారత్ సహా పలు దేశాలు ప్రస్తుతం ఎరువులను దిగుమతి చేసుకుంటున్నాయి. చైనా నుంచి ఎగుమతులు నిలిచిపోవడం వల్ల ప్రపంచ మార్కెట్‌లో యూరియా ధరలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనివల్ల వ్యవసాయ ఆధారిత దేశాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. మరోవైపు యూరియా ఉత్పత్తికి అవసరమైన ద్రవరూప సహజ వాయువు ఎల్ఎన్‌జీ సరఫరా లేకపోవడంతో భారత్‌లోని పలు యూరియా కంపెనీలు ఎ÷-లాంట్లను మూసివేసే పరిస్థితులు నెలకొన్నట్లు ఇటీవల పలు సర్వేలు వెల్లడించాయి.


# ముగిసిన రంజాన్ ఉపవాసాలు

## నేడు పవిత్ర రంజాన్ పండగ

పవిత్ర రంజాన్ మాసం ముగిసింది. చివరి శుక్రవారం దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. గురువారం నెలవంక దర్శనం లేకపోవడంతో శుక్రవారం నెలవంక ఆధారంగా శనివారం రంజాన్ పండగను నిర్ణయించారు. దీంతో నెల రోజుల ఉపవాస దీక్షలను విరమించి పండగను జరుపకోబోతున్నారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో 9వ నెల అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఉపవాసం ఉండి ప్రార్థనలు ఆచరించారు. ఖురాన్ పఠించారు. ముఖ్యంగా ఈ మాసంలో దానధర్మాలు విరివిగా చేస్తారు. పవిత్ర ఖురాన్ అవతరించిన ఈ మాసంలో ఆత్మ పరిశీలనకు, స్వీయ క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తారు. ఇలా నెల రోజుల ఉపవాసాల ఆనంతరం నెలవంక కనిపించిన తర్వాత ఈద్ అల్ ఫితర్ అంటే రంజాన్ పండుగ జరుపుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే అతిముఖ్యమైన పండుగల్లో రంజాన్ అత్యంత ప్రధానమైనది. ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్టలతో రంజాన్ పండుగను ఆచరించారు. ముస్లిం ఆచరించే చంద్రమాన క్యాలెండర్‌లో రంజాన్ లేదా రమాదన్ అనేది తొమ్మిదో నెల. ఈ రంజాన్ పండుగ ఆధ్యాత్మిక చింతన, దానధర్మాలు, క్రమశిక్షణ వంటి వాటికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ రంజాన్ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని ముస్లిం పండితులు చెబుతారు. సాధారణంగా సౌదీ అరేబియాలో నెలవంక కనపించిన తర్వాతి రోజు భారత్‌లో రంజాన్ మాసంప్రారంభం కావడం అనేది ఆనవాయితీగా వస్తోంది. ఇక రంజాన్ పండుగ మార్చి 20 తేదీన నెలవంక దర్శనం ఆధారంగా జరుపుకుంటున్నారు.

# 'ఆస్కార్' రేంజ్‌లో అవినాశ్ ప్రెస్‌మీట్..

## బీటెక్ రవి సెటైర్లు




కడప ఎంపీ అవినాశ్‌రెడ్డిపై పులివెందుల తెలుగుదేశం ఇన్‌చార్జ్ బీటెక్ రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినాశ్‌రెడ్డి ప్రెస్‌మీట్ చూస్తే ఆస్కార్ అవార్డు ఇచ్చే రేంజ్‌లో ఉందని ఎద్దేవా చేశారు. ఈరోజు(శుక్రవారం) కడప జిల్లాలోని టీడీపీ కార్యాలయంలో బీటెక్ రవి మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు గురించి అవినాశ్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వివేకా కుమార్తె సునీత సీఎం చంద్రబాబుకు సహకరిస్తున్నారని అవినాశ్‌రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. సునీతకు రాజకీయాలపై ఆసక్తి ఉంటే అవినాశ్‌రెడ్డి కడప ఎంపీ కాలేరని.. ఆ స్థానంలో సునీత ఎంపీ అయ్యేవారని బీటెక్ రవి చెప్పుకొచ్చారు. వివేకా హత్య కేసు గురించి అవినాశ్ చెబుతున్న మాటలు విడ్డూరంగా ఉన్నాయని సెటైర్లు గుప్పించారు. 'స్పాట్ పెట్టింది మీరు.. స్పాట్‌కు పోయింది మీరు.. స్పాట్లో దగ్గరుండి సాక్ష్యాధారాలను క్లీన్ చేయిచ్చిందే అవినాశ్‌రెడ్డి' అని ఆరోపించారు. వివేకా కేసులో అవినాశ్‌రెడ్డి శిక్ష నుంచి తప్పించుకోలేరని బీటెక్ రవి పేర్కొన్నారు.

నంది పత్రిక
శనివారం 21 - 03 -2026

# అమెరికా వెలుగులకు క్యూబన్ చీకట్లు ఎందుకు?

'క్యూబా విషయంలో నేను ఏమనుకుంటే అది చేయగలను.. దాన్ని స్వాధీనం చేసుకునే గౌరవం నాకు లభిస్తుందని భావిస్తున్నాను' నాలుగురోజుల క్రితం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలివి. ఇరాన్ మీద మొదలుపెట్టిన అధర్మయుద్ధంలో కూరుకుపోయి ఏమిచేయాలో తోచని పరిస్థితుల్లో మరో దేశాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్లుగా ఈ వ్యాఖ్యలను బట్టి అర్థం అవుతోంది. ఇటీవల కాలంలో వెనెజువెలాతో మొదలైన ప్రభుత్వాధినేతల మార్పు, అనుకూల రాజ్యాల ప్రతిష్ఠాపన పరంపరలో త్వరలో క్యూబా చేరబోతోంది. అమెరికాతో విభేదించి, దాని సామ్రాజ్య కాంక్షలకు గండికొట్టి, నచ్చిన మార్గంలో స్వతంత్రంగా వ్యవహరించిన దేశాల్లో ఒకప్పుడు క్యూబాకు ప్రముఖస్థానం ఉంది. పశ్చిమాసియాలో అమెరికా ఆధిపత్యానికి ఇరాన్ ఒకరకంగా 1979లో సవాలు విసిరితే అంతకు 20 ఏళ్లకు ముందు క్యూబా అంతకుమించిన సాహసాన్ని, ధిక్కారాన్ని ప్రదర్శించింది. ఇరాన్‌లో 1979 నాటి ఇస్లామిక్ విప్లవం దాని చుట్టూ ఉన్న కొన్ని ముస్లిందేశాల పాలకులను భయపెడితే, 1959 నాటి క్యూబన్ విప్లవం లాటిన్ అమెరికా, ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఎందరికో ఉత్తేజంగా నిలిచింది. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ముఖ్యంగా సొంత ఖండంలో తనకు తిరుగులేదనుకున్న అమెరికాకు క్యూబా పక్కలో బల్లెంలా మారింది. అమెరికా కోరుకున్న రాజకీయ వ్యవస్థలను ఏర్పాటుచేయలేని, కావాలనుకునే ఆర్థిక విధానాలను అమలుచేయలేని చిన్న, మధ్యస్థాయి దేశాలకు వరుసగా ముప్పు ముంచుకొస్తోందని ట్రంప్ వ్యాఖ్యలను చూస్తే తేలికగా అర్థమవుతుంది. పరిస్థితి అంతమేరకే పరిమితమయ్యేలా ఉందని కూడా చెప్పలేం. భారత్ లాంటి పెద్దదేశమే ఎటూ నోరు విప్పలేని స్థితిలో ఉంది. రష్యా నుంచి చమురు కొనొద్దని శాసిస్తే అమలుపరచాల్సిన అగత్యం ఏర్పడింది. ఇరాన్‌పై దాడులతో ఏర్పడిన ఒడుదుడుకులను ఎదుర్కోటానికి రష్యా నుంచి నెలపాటు చమురు కొనుగోళ్లకు భారత్‌కు అనుమతిని ఇస్తున్నామని బహిరంగంగా ప్రకటించి చిన్నబుచ్చినా ఏమీచేయలేని అశక్తత ఆవరించింది. చైనా లాగా భారత్‌ని ఆర్థికంగా ఎదగనీయబోమనే అర్థంలో అమెరికా విదేశాంగశాఖ సహాయమంత్రి క్రిస్టొఫర్ లాండో ఈనెల 5న ఢిల్లీలో ప్రకటించినా గట్టిగా, సూటిగా, నిక్కచ్చిగా ఖండించలేని నిర్బలతే కన్పించింది. భారతఅమెరికా వ్యాపార సంబంధాలపై ఏర్పాటైన చర్చావేదికపైనే ఎటువంటి మొహమాటం లేకుండా లాండో ఆ ప్రకటన చేశారు. అమెరికాను మరోమారు గొప్పదేశంగా మారుస్తామనే నినాదాన్నీ విధానాన్నీ అందిపుచ్చుకున్న తర్వాత సంభాషణల్లో, ప్రకటనల్లో ఔచిత్యాలను ఆ దేశ నాయకులు పట్టించుకోవటం లేదు. వస్తుసేవల్లో నాణ్యతను మెరుగుపరచటానికీ, నవ్యతను తీసుకురావటానికీ, కొత్త సాంకేతికతను ప్రవేశపెట్టటానికీ వ్యాపారరంగంలో పోటీతత్వానికి మించిన ప్రత్యామ్నాయం లేదని ఒకప్పుడు ఇంటాబయటా వినిపించిన వాదనలు ఇప్పుడు కనీసం మాటమాత్రంగానైనా ప్రస్తావించటం లేదు. అమెరికాకు పూర్వవైభవాన్ని తేవటానికి ఏ దుశ్చర్యకైనా దిగుతామనే ధోరణే ఇప్పుడు వినిపిస్తోంది. దేశాల మధ్య తలెత్తే సమస్యల పరిష్కారానికి మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పాటైన నానాజాతి సమితిని హిట్లర్, ముస్సోలిని లాంటి నియంతలు పట్టించుకోలేదు. విజేత రాజ్యాలన్నీ కలిసి ఏర్పాటుచేసిన సంస్థను ఎందుకు లెక్కపెట్టాలన్న ధోరణితో దాని నిబంధనలన్నిటినీ ధిక్కరించి హిట్లర్ యూరప్‌లో ఒక్కోరాజ్యాన్ని చెరబట్టారు.రెండో ప్రపంచయుద్ధం తర్వాత స్వయంగా అమెరికా ప్రోద్బలంతో ఏర్పాటైన ఐక్యరాజ్యసమితికీ ఇప్పుడు అదేస్థితి వచ్చింది. తేడా అల్లా ఒక్కటే. స్థాపించిన వారే ఇప్పుడు దాని అస్తిత్వాన్ని లెక్కచేయటం లేదు. ఐక్యరాజ్యసమితికి సమస్యలు తీసుకెళ్లకుండా, అందులో చర్చలు లేకుండా యుద్ధాలను ప్రకటించటమూ, రాజ్యాధినేతలను ఎత్తుకుని పోవటమూ, హతమార్చటమూ అమెరికాకు ఇప్పుడు రివాజుగా మారింది.అమెరికాకు భూభాగం కొరత ఎప్పుడూ లేదు. విస్తీర్ణం పరంగా ప్రపంచంలో మూడోస్థానంలో ఉంది. వనరులపరంగానూ లోటులేదు. కానీ విస్తరణకాంక్షతోనే మొదటినుంచీ తన్నుకులాడుతోంది. క్యూబా విషయంలో అది మరింత నిజం. క్యూబాను స్పెయిన్ నుంచి కొనుగోలు చేయటానికి ప్రయత్నాలూ చేశారు, ఆక్రమించుకోటానికి పావులూ కదిపారు. థామస్ జఫర్సన్ అమెరికా అధ్యక్షుడిగా (18011809) ఉన్నప్పుడే ఈ వ్యవహారాలు నడిచాయి.





స్పెయిన్ వాటిని పడనీయలేదు. లాటిన్ అమెరికాలో మిగతా దేశాలపై పెత్తనాన్ని 1820ల నాటికే వదులుకోవాల్సి వచ్చినా క్యూబాపై పట్టును వీడలేదు. ప్రపంచంలో చక్కెర ఉత్పత్తిలో ఆనాడు క్యూబా అగ్రస్థానంలో ఉండటమే అందుకు కారణం. 19వ శతాబ్దంలో సామ్రాజ్యశక్తిగా స్పెయిన్ ప్రాబల్యం క్షీణించిపోయింది. అదే సమయంలో క్యూబన్ జాతీయవాదులు బలం పుంజుకున్నారు. స్పెయిన్‌పై యుద్ధానికీ దిగారు. విస్తరణకాంక్షతో ఉన్న అమెరికాకు అది చక్కని అవకాశంగా పరిణమించింది. జాతీయవాదుల పక్షాన స్పెయిన్‌తో యుద్ధానికి దిగింది. స్పెయిన్ ఓడిపోయింది. క్యూబాకు స్వాతంత్ర్యం లభించింది. అయితే ఆ సంతోషం కొద్దికాలం కూడా నిలవలేదు. అన్నింటా తనకు లోబడి ఉండాలనే షరతులను అమెరికా విధించింది. అనుకూల వ్యాపార ఒప్పందాలను క్యూబాపై రుద్దింది. సముద్రతీరం పక్కనే ఉన్న క్యూబాకు చెందిన 'గ్వాంటానమోబే'నీ అప్పుడే స్వాధీనం చేసుకుంది. ఇప్పటికీ అమెరికా సైనికస్థావరం అక్కడే ఉంది. పేరుకు స్వతంత్రదేశమైనా అమెరికాను ఎదిరించలేని క్యూబా నిజానికి వలస ప్రాంతంగానే ఉండిపోయింది. 1898 నుంచి 1933 వరకూ అమెరికా సైన్యం క్యూబా నుంచీ కదల్లేదు. పొరుగుదేశాలతో మంచిగా మెలగాలంటూ (గుడ్ నేబర్) ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ ప్రవేశపెట్టిన విధానంతో అమెరికా సైనికులు క్యూబాను వదిలారు. ఆ వెంటనే అమెరికాకు ఇష్టుడైన క్యూబా సైనికనేత ఫుల్‌హెన్సియో బటిస్టా అధికారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అమెరికా వ్యాపార ప్రయోజనాలకూ, వాటికి తోడ్పడి లాభపడే క్యూబన్ భూస్వామ్య, ధనికవర్గాలకూ ప్రతీకగా బటిస్టా పాలన నిలిచిపోయింది. విచ్చలవిడి అవినీతితో పాటు, జూదానికీ మాఫియా పాలనకూ క్యూబా నిలువుటద్దంగా మారిపోయింది. అమెరికాతో అన్ని విధాలుగా అంటకాగుతున్న నేపథ్యంలో ప్రజాస్వామ్యపాలన సైతం క్యూబాలో ఉందని ప్రచారం చేసుకోటానికి బటిస్టా కొన్ని ఏర్పాట్లను చేశారు. కొంతకాలం అధికారం నుంచి తప్పుకొన్నా తెరవెనుక నుంచి అసలు వ్యవహారాలన్నీ తనే నడిపారు. ఎన్నికలప్పుడు రిగ్గింగు చేయటం, ప్రత్యర్థులను భయపెట్టటం సర్వసాధారణంగా మారింది. చివరికి 1952లో నామమాత్రంగా అమలయ్యే రాజ్యాంగాన్ని సైతం సస్పెన్షన్‌లో ఉంచి దేశం నుంచి పారిపోయేవరకూ బటిస్టా నియంతగానే పాలించారు. అమెరికా కంపెనీల పెట్టుబడులు ఆ కాలంలో క్యూబాలోకి ఎక్కువగానే వచ్చాయి. అమెరికాకు అవసరమైన రీతిలో క్యూబాలో కొంత అభివృద్ధీ జరిగింది. అదంతా పైవర్గాలకే ఉపయోగపడింది. అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయి. అమెరికా పెట్టుబడులు వచ్చినా క్యూబాలో చక్కెర పరిశ్రమ మినహా ఇతర పరిశ్రమలు పెద్దగా అభివృద్ధి కాలేదు. ఆ పరిశ్రమలోనూ అమెరికా కంపెనీల ఆధిపత్యమే ఎక్కువగా ఉండేది. ఇతర పరిశ్రమల స్థాయి ఎంత అధోగతిలో ఉండేదో తెలుసుకోవాలంటే ఆ దేశ ఎగుమతులను చూస్తే సరిపోతుంది. వాటిల్లో చక్కెర వాటా 80 నుంచి 85 శాతం ఉండేది. మిగిలిన 15 శాతంలో పొగాకు వాటా సగభాగం ఆక్రమించేది. రాగి, నికెల్ లాంటి లోహాలు 3 నుంచి 5 శాతం ఉండేవి. మిగిలినవన్నీ వ్యవసాయ, పశు ఉత్పత్తులే. బటిస్టా అవినీతి పాలన, అణచివేతలతో ప్రజలు విసిగివేసారి ఉన్న సమయంలో ఫిడేల్‌కాస్ట్రో రెండువేల మంది సాయుధులతో క్యూబా రాజధాని హవానాలోకి ప్రవేశించి అధికారాన్ని చేజిక్కించుకున్నారు. నిజానికి కాస్ట్రో, చేగువేరాల విధానాలపై మొదట్లో అమెరికాకు స్పష్టతలేదు. కాస్ట్రోకు కూడా అడుగులు ఎటువేయాలన్న దానిపై సందిగ్ధత ఉండేది. ఆనాటి అమెరికా అధ్యక్షుడు ఐజన్‌హోవర్.. కాస్ట్రో సైతం తమకు అనుకూలంగా వ్యవహరిస్తారని కొంతవరకూ భావించారు. 1959 నాటి విప్లవం తర్వాత వెంటనే కాస్ట్రో అమెరికాకు వెళ్లి ఐజన్‌హోవర్‌తో చర్చలూ జరిపారు. అమెరికాకు తలవొగ్గి ఉండటం కష్టమని కాస్ట్రోకు అర్థమవ్వగానే ఆలోచనలూ అడుగులూ స్పష్టత సంతరించుకున్నాయి. 1960లో సోవియట్ యూనియన్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నారు. రష్యా నుంచి వచ్చిన చమురును శుద్ధిచేయటానికి క్యూబాలోని అమెరికన్ ఆయిల్ రిఫైనరీలు తిరస్కరించాయి. దీంతో వాటిని కాస్ట్రో జాతీయం చేశారు. ప్రతీకారచర్యగా క్యూబా నుంచి దిగుమతయ్యే చక్కెర కోటాను అమెరికా తగ్గించివేసింది. దాంతో చక్కెర పరిశ్రమలనూ, ఇతర అమెరికన్ కంపెనీలనూ కాస్ట్రో జాతీయం చేశారు. భూసంస్కరణలతో అమెరికన్ల చేతుల్లో పెద్దఎత్తున పోగుపడిన భూములూ చేజారాయి. క్యూబాపై సంపూర్ణ వాణిజ్య నిషేధాన్ని అమెరికా ప్రకటించింది. అప్పటి నుంచి ఒబామా అధ్యక్షుడయ్యే వరకూ ఆ నిషేధం కఠినంగా కొనసాగింది. 2015లో మొదలైన సడలింపులు 2017 వరకూ మాత్రమే కొనసాగాయి. ట్రంప్ వాటన్నిటినీ పక్కనబెట్టి మళ్లీ యథాతథ స్థితిని తీసుకొచ్చారు. టెర్రరిస్ట్ దేశాల జాబితాలోకి క్యూబానూ చేర్చారు. ఈ ఏడాది జనవరిలో వెనెజువెలా రాజధానిపై దాడిచేసి అప్పటి అధ్యక్షుడు నికొలస్ మదురోను అరెస్టు చేసిన తర్వాత అమెరికా అక్కడి చమురు పరిశ్రమను తన అదుపులోకి తెచ్చుకుంది. క్యూబాకు చమురు ఎగుమతులను నిలిపివేసింది. విద్యుత్తు ఉత్పత్తికి చమురుపైనే ప్రధానంగా (8090%) ఆధారపడిన క్యూబాలో చీకట్లు అలుముకుంటున్నాయి. 1959 తర్వాత విద్య, వైద్య రంగాల్లో క్యూబా మంచి ప్రగతినే సాధించినా ఇతర రంగాల్లో అనుకున్నంత ముందుకు వెళ్లలేదు. ఎగుమతులు దిగుమతులు చూస్తేనే ఇది అర్థమవుతుంది. ఎగుమతులు 23 బిలియన్ డాలర్లు ఉంటే 812 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను దిగుమతి చేసుకుంటున్నారు. ఆహారధాన్యాలకు కూడా 60 నుంచి 80 శాతం వరకూ దిగుమతులపైనే ఆధారపడాల్సి వస్తోంది. లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల్లో క్యూబన్ వైద్యులూ, వైద్య సిబ్బందీ అందించే సేవల ద్వారానే ప్రధానంగా విదేశీమారక ద్రవ్యం (4050%) లభిస్తోంది. పర్యాటకరంగం నుంచి మరో 15 నుంచి 25 శాతం అందుతోంది. 65 ఏళ్ల పాటు అమెరికా నిషేధాలనూ, రహస్య పథకాలనూ, కుట్రలనూ ఎదుర్కొని క్యూబా సాటిలేని ధైర్యాన్ని ప్రదర్శించి రాజకీయంగా నిలబడగలిగినా ఆర్థిక పునాదులను పటిష్ఠంగా వేసుకోలేకపోయింది. సోవియట్ రష్యా ఆర్థిక సహాయంతో 1990ల వరకూ ఎలాగోలా నెట్టుకువచ్చినా ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. 1990ల తర్వాత ప్రపంచవ్యాప్తంగా మొదలైన ఆర్థిక సంస్కరణలను పరిమితంగా చేపట్టినా అవి ఇచ్చిన ఫలితం కొంతే. 1995 నుంచి 2008 వరకూ సాధించిన ప్రగతి ప్రధానంగా వెనెజువెలా చమురుపై ఆధారపడే జరిగింది. 2008 నుంచి ఇప్పటివరకూ 12 శాతాల మధ్య ఆర్థికాభివృద్ధి ఊగిసలాడుతూ ఉంది.

ఏకపార్టీ రాజకీయ ఆధిపత్యాన్ని స్థాపించిన విప్లవోద్యమం.. ఆరంభంలోని ఊపునూ, ఉత్సాహాన్నీ కోల్పోయిన తర్వాత చాలా పరిమితంగానే ఆర్థిక విజయాలను నమోదు చేస్తుంది. రష్యా, తూర్పు యూరపు దేశాలే దీనికి ఉదాహరణ.

ఈ ఒరవడికి భిన్నంగా ఏకపార్టీ పాలనలోని చైనా ఒక్కటే ఊహించని విజృంభణతో ప్రపంచ మార్కెట్‌లో ప్రవేశించి, పోటీతత్వంతో శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాలకు పదునుపెట్టుకుని ఆ బలహీనతను గణనీయంగా అధిగమించింది. ప్రజల జీవనప్రమాణాలను స్వల్పకాలంలో కనీవినీ ఎరగని రీతిలో పెంచగలిగింది. క్యూబా ఆ బలహీనతను తనదైన దారిలో అధిగమించకపోతే మళ్లీ అమెరికా ఆధిపత్యం కింద నలిగిపోతుంది. అమెరికా గత వైభవ వెలుగుల కోసం క్యూబా మళ్లీ చీకట్లలో కూరుకుపోకూడదనుకుంటే జరగాల్సింది అదే!

## ఎంపీ ఈటల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిసి నాయకులు.



శుక్రవారం హైదరాబాద్ శామీరూపేట్ లోని ఎంపీ ఈటల రాజేందర్ ఇంటి ఆవరణలో వేలాది మంది ప్రజల మధ్య రాజన్న.. రాజన్న అంటూ వేల గొంతులు శుక్రవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బిసి కుల సంఘాల నాయకులు ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి శివాజీ, కేంద్ర ఓబిసి సాధన సమితి. రాష్ట్ర అధ్యక్షులు, బోయ గోపి, కేంద్ర నాయకులు వీరస్వామి, రాష్ట్ర నాయకులు పాండు,రాష్ట్ర నాయకులు నరసింహా, దంపతులు,రాష్ట్ర నాయకులు పరమేశ్వరి, రాష్ట్ర నాయకులు డాక్టర్,శ్రీనివాస్ తిపిరిశెట్టి. తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వల్ల జరిగే పరియావరణం నష్టంపైన అవగాహన సదస్సు.



బొబ్బిలి జీమూత వాహన, పర్యావరణ శాస్త్రవేత్త, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ప్రయోగ శాల, వరంగల్ జిల్లా వారు ప్రధాన కార్యాలయం, [illegible] ఆదేశాల అనుసారం 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా హనుమకొండ జిల్లాలో గల పింగిల్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానంగా ప్లాస్టిక్ వాడకం యొక్క ప్రతికూల ప్రభావాలు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నిషేధం , దాని ప్రత్యామ్నాయం, ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడంలో ప్రజల పాత్ర, పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులకు సమర్థవంతంగా చేరువ చేయడం కోసం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని విద్యార్థుల క్రియాశీల పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఇంకా సిపిసిబి రిజిస్ట్రేషన్ నంబర్‌తో కూడిన బయోడిగ్రేడబుల్ బ్యాగులను కూడా పాల్గొనేవారికి ప్రదర్శించారు.కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిర్మూలించడానికి క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్లు, సిబ్బంది,విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ప్లాస్టిక్ కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

## ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకల్లో తులాభారం.



మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా నాణేలతో తులాభారం నిర్వహించిన జమ్మికుంట మాజీ సర్పంచ్ సురేందర్ రాజు, మాజీ జడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, ఈటల బద్రయ్య, నరేందర్, బోయిన నారాయణ, రాకేష్ తదితరులు. 62 కేజీల నాణేలతో సుమారు 25 వేల రూపాయలతో ఈ తులాభారం జరిగింది. డబ్బులతో అనాథ పిల్లలకు సహాయం చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## సమన్వయంతో బాలికలకు హెచ్.పి.వి వ్యాక్సిన్.

వివిధ శాఖలు సమన్వయంతో పని చేస్తూ జిల్లాలో నిర్వహిస్తున్న హెచ్.పి.వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.విద్య, ఆరోగ్య, మహిళా సంక్షేమ శాఖ, డిఆర్డిఏ, ఎస్సీ ఎస్టీ సంక్షేమ తదితర శాఖల అధికారులతో హెచ్పీవీ వ్యాక్సిన్ పై సమన్వయ సమావేశం అడిషనల్ కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలోని కరీంనగర్ మాతా శిశు, జమ్మికుంట, హుజరాబాద్ ఏరియా ఆసుపత్రిలో హెచ్పీవీ వ్యాక్సినేషన్ కొనసాగుతుందని తెలిపారు. ఈ ఆస్పత్రులకు సమీపంలోని పాఠశాలల్లో 14 సంవత్సరాలు నిండిన బాలికలకు టీకాలు వేయించాలని సూచించారు. అర్హులందరి జాబితా సిద్ధం చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. నిర్దిష్ట సమయం తేదీల ప్రకారం వ్యాక్సినేషన్ చేయించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడి టీచర్లతో అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఎమినైజేషన్ అధికారి సాజిత, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, ఎస్సీ సంక్షేమ శాఖ డిడి నాగలేశ్వర్, ఆర్ ఎం ఓ నవీన తదితరులు పాల్గొన్నారు.



## మరో సారి నిరుద్యోగుల ఆశలపై నీళ్ళు చల్లిన రాష్ట్ర సర్కార్.

నిరుద్యోగుల ఆశలపై కాంగ్రెస్ సర్కారు మరోసారి నీళ్లు చల్లిందనీ, బడ్జెట్ లో నిరుద్యోగ భృతికి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా నిరాశ మిగిల్చారని నిరుద్యోగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అనుజ్ కుమార్ మండిపడ్డారు. బడ్జెట్ లో ఉద్యోగాల భర్తీ ఊసే ఎత్త లేదనీ, 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ భృతి, రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, వాటి హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాహుల్ గాంధీ ఇచ్చిన ప్రధాన హామీలలో మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడం, నెలవారీ నిరుద్యోగ భృతి 4 వేలు అందించడం, జాబ్ క్యాలెండర్‌ను ప్రారంభిస్తామని చెప్పి నేటికీ అమలు చేయడం లేదన్నారు. యూత్ కమిషన్‌ను ఏర్పాటు, 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించాలని అన్నారు. తమ ప్రభుత్వం రెండేళ్లలో దాదాపు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు. జీవో నెం. 8, 544 లకు సవరణలు చేయాలనీ, అన్ని నియామకాలలో డౌన్‌మెరిట్ జాబితాను అనుసరించాలన్నారు. తద్వారా నిరుద్యోగ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com